ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శనివారము, ఫిబ్రవరి 20, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- I నంబరు --5

శక సంవత్సరము - 1931, ఫాల్గుణం - 1

**SATURDAY, THE 20th FEBRUARY, 2010**

13 L.A. IV SESSION, VOL—I No. - 5

**1- Phalgun**, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 5వరోజు)**

**శనివారము, ఫిబ్రవరి 20, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా సమక్షంలో ఉంచిన పత్రము

4. 2010–2011 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ(అనుబంధము)

**&&&&&&&&&**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice by Sri L. Ramana garu and others regarding the alleged crisis in the Handloom Sector due to heavy debt burden of Handloom workers and non-waiver of loans is disallowed.

Adjournment Motion given notice by Smt. Vanga Geetha Viswanadh garu and others regarding proper implementation of Midday Meal Scheme with supply of nutritious food and prompt payment of Bills is disallowed.

Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the need to withdraw the Police Force in Osmania University Campus and steps taken for restoring peace is disallowed.

All these issues can be raised in some form or other.

Let us go on to the Question Hour.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి): ఇది వీవర్స్ ప్రాబ్లమ్ సార్.

MR. SPEAKER: In Budget Session we can have a discussion. We will have a discussion please.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : మైక్ ఇవ్వండి సార్.

MR. SPEAKER: Please take your seat. We will have a discussion in some other form.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : సార్ ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: Today is the busiest day. ఈరోజు బిజినెస్‌ని మనం టైం ప్రకారం పూర్తి చేసుకోవాలి. ఈరోజు బడ్జెట్ ప్రెజెంటేషన్ ఉంది. Go through that. Then we can go ahead.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: సార్, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
గత సంవత్సరం వీరి కోసం 312 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించారు. కాని, ఒక్క పైసా కూడా రిలీజ్ చెయ్యలేదు

MR. SPEAKER: I request you please to take your seats.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఏమిటిది? ఇది బడ్జెట్ సెషనే కదా! బడ్జెట్ గురించి మాట్లాడడానికే ఈ సెషన్ మొదలయ్యింది. సబ్జెక్ట్ వచ్చినప్పుడు మాట్లాడండి. ఇది పెద్ద సెషన్. 31 వర్కింగ్ డేస్‌ని పెట్టుకున్నాము. మనం అన్‌నెససరీగా హౌస్‌ని డిస్టర్బ్ చేసుకుంటున్నాము. విలువైన సమయాన్ని మనం వృధా చేసుకుంటున్నాము. ప్రజా సమస్యలను మనం చర్చించుకోలేకపోతున్నాము.

శ్రీ ఎల్. రమణ(జగిత్యాల): బడ్జెట్‌లో కేటాయించిన ప్రకారం నిధులు విడుదల చేసినట్లయితే వారి సమస్యలు పరిష్కారమవుతాయి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: రాష్ట్ర అసెంబ్లీలో గత సంవత్సరం వీరి కోసం 312 కోట్ల రూపాయల బడ్జెట్ పాస్ అయ్యింది.

మిస్టర్ స్పీకర్ : మీరు బడ్జెట్ డిస్కషన్‌లో మాట్లాడండి. ఇప్పుడెట్లా మాట్లాడతారు?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

I request you to kindly take your seats. Let us go on to Question Hour. All of you are senior Members. I need not enlighten you about the rules. దయచేసి మంచి occasion తీసుకొని మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: 312 కోట్ల రూపాయల బడ్జెట్ వీరికి శాంక్షన్ అయ్యింది. ఒక్క పైసా కూడా రిలీజ్ చెయ్యలేదు. ఒక్కరికీ కూడా రైటాఫ్ చెయ్యలేదు. సంవత్సరం అయ్యింది.

మిస్టర్ స్పీకర్: బడ్జెడ్ డిస్కషన్ అప్పుడు మీరు ఏమి మాట్లాడతారు, ప్రీవియస్ బడ్జెట్, రాబోయే బడ్జెట్ గురించే కదా మాట్లాడతారు. You have got an ample opportunity to talk about the same subject. బడ్జెట్ డిస్కషన్ అప్పుడు మాట్లాడండి.

శ్రీ ఎల్. రమణ: కేటాయించిన నిధులను విడుదల చేస్తామని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : రమణ గారూ, మీరు బడ్జెట్ డిస్కషన్ అప్పుడు మాట్లాడండి. డిమాండ్స్ అప్పుడు మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: 2009-10 బడ్జెట్ పాస్ అయ్యింది. 312 కోట్ల రూపాయలు కేటాయించారు.

MR. SPEAKER: Your purpose is not going to be served. Please take your seats. Let us go on to the Business.

(INTERRUPTIONS)

Your purpose will not be served.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): శాసనసభ పైన, బడ్జెట్ పైన నమ్మకం పోతుంది సార్.

(INTERRUPTIONS)

MR. SPEAKER: No. No.

ఉ.9.10

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : చేనేత కార్మికుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి సార్.

శ్రీ పి. కేశవ్ : చేనేత కార్మికులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు.

MR.SPEAKER : Question No 1501 - Please take your seats. Let us go on to the subject. This is exclusively the Budget Session. All of you are senior Members. I need not enlighten you.

(''చేనేత కార్మికుల ఆకలి చావులను ఆపాలి " " చేనేత కార్మికుల ఆత్మహత్యలను ఆపాలి", " చేనేత వర్గాలను ఆదుకోవాలి" అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

మీరు సభను నడుపుకోవద్దని అనుకుంటే నాకేమీ బాధ లేదు. But you are losing precious time. మీరు ప్రజాసమస్యల గురించి చర్చించవద్దని అనుకుంటే నాకేమి ఇబ్బంది లేదు. ప్రజా సమస్యలను మీరు మాట్లాడలేకపోతున్నారు. This is part of the Budget. You discuss it in the Budget.

("చేనేత కార్మికుల ఆకలి చావులను అరికట్టాలి", "చేనేతకారుల రుణాలను మాఫీ చేయాలి" అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

Government can't respond on every Adjournment Motion. If you feel that it is very important, you take it up either in the Budget or in Demands.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : బడ్జెట్‌లో పాస్ అయినా కూడా ఇంప్లిమెంట్ చేయకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ : బడ్జెట్‌లో ఏమి మాట్లాడతారు? బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం ఖర్చు పెట్టడంలేదని బడ్జెట్‌పై ప్రసంగించేటపుడు చెప్పండి. This is the Budget Session. This is on Governor's Address. What are you talking about? బడ్జెట్ గురించి, నిధుల గురించి మాట్లాడండి.

("కొనసాగుతున్న చేనేత కార్మికుల ఆత్మహత్యల పరంపర", "సంక్షోభంలో చేనేత కుటుంబం" " ఆప్కో విక్రయ కేంద్రాలు మూసివేసిన ప్రభుత్వం" అని రాసి ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

సభను సజావుగా నడిచేందుకు మీరు సీరియస్‌గా లేరు.

(అంతరాయం)

I am sorry. This is not the way. ప్రజా సమస్యలను సభ దృష్టికి తెచ్చే విధానం ఇది కాదు.

(అంతరాయం)

("చేనేత కార్మికుల ఆత్మహత్యలను ఆపాలి", "ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి" అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 9-13 AM)

ఉ.9.30

( విరామానంతరం సభ ఉ. 9.36 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులచే అంతరాయం )

MR.SPEAKER : Please take your seats.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**

**దేవాలయాల ఫిక్స్‌డ్ డిపాజిట్లను నగదుగా మార్చుట**

ప్రశ్న నెం.41(1501)

సర్వశ్రీ ఎం.శ్రీధర్ కృష్ణారెడ్డి (నెల్లూరుసిటీ), ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు రూరల్), ఎం.మహీధర్ రెడ్డి(కందుకూరు), ఎం.ఉగ్రనరసింహా రెడ్డి(కనిగిరి), జి.రవి కుమార్(అద్దంకి), కె.వెంకట రామిరెడ్డి(ధర్మవరం), ఎం.చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి)– **గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) రాష్ట్రంలోని దేవాదాయ శాఖ పరిధిలో వున్న ఆలయాలకు సంబంధించి ఫిక్స్‌డ్ డిపాజిట్లను నగదు చేసుకున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

ఆ) అయితే, విజయవాడలోని కనకదుర్గ ఆలయం ఫిక్స్‌డ్ డిపాజిట్లను నగదు చేసుకొన్న విషయం వాస్తవమేనా ;

ఇ) అయితే, దేవాదాయ కమీషనరు ఫిక్స్‌డ్ డిపాజిట్లను నగదు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఆయనకు అధికారాలు ఇవ్వడమయిందా ?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ గాదె వెంకటరెడ్డి) :**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) 30.06.1989 తేదీగల రెవిన్యూ (దేవాదాయ.1) శాఖ ఎంఎస్.నెం.629 జీ.ఓ. క్రింద రూపొందించిన 1987, డబ్బును డిపాజిట్ చేయు, పెట్టుబడి పెట్టు నియమావళి ప్రకారం విత్‌డ్రా చేయడానికి లేదా తిరిగి పెట్టుబడి పెట్టడం కోసం

సందర్భానుసారం అవసరమైన ఉత్తరువులు జారీ చేసేందుకు దేవాదాయ శాఖ కమీషనరు సమర్థ అధికారిగా వున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER : Please take your seats. You can't make this a habit.

శ్రీ ఎం.శ్రీధర్ కృష్ణారెడ్డి : అధ్యక్షా, భక్తుల ద్వారా వచ్చే కానుకలు ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేస్తే రాష్ట్రం మొత్తం మీద అన్నీ దేవళాల్లో ఆ డబ్బంతా వాళ్లకై వాళ్లు (దేవస్థానం అధికారులు) డ్రా చేసి ఖర్చుపెడుతున్నారు. దీనికి ఎంక్వైరీ వేయాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే విజయవాడ కనక దుర్గమ్మ దేవాలయంలో డిపాజిట్లన్నీ డ్రా చేశారు. అక్కడ కట్టడాలు కట్టడం గానీ, ఆ కట్టే ప్రక్రియలో ఒక ఎస్టిమేట్ తయారు చేసి ఎంత వరకూ ఆ పని చేయవచ్చు అని నిర్ధారించడం జరిగిందా? ఆ వర్క్ టెండర్ల ద్వారా జరుగుతున్నదా, లేదా? కనకదుర్గమ్మ గుడిలో కట్టినవన్నీ మరలా పగల గొట్టి మళ్లీ కట్టడం జరుగుతున్నది. ఇది వాస్తవమా, కాదా? తరువాత అదే గుడిలో ఏడుగురు భవానీ భక్తులు చనిపోయారు. దానికి సంబంధించి ఒక వ్యక్తిని మాత్రమే సస్పెండ్ చేయడం జరిగింది. మళ్లీ అదే వ్యక్తిని ఉద్యోగంలో కొనసాగిస్తున్నారా, లేదా సస్పెన్షన్‌లోనే ఉన్నాడా?

రాష్ట్రం మొత్తం మీద 37 వేల దేవస్థానాలు ఉన్నాయి. వీటిల్లో ఆదాయం రూ.25 లక్షల పైన ఉండే దేవళాలను 6A పరిధి క్రిందకు 148 దేవళాలను తీసుకు వచ్చారు. వీటిల్లో కోటి రూపాయల పైన ఆదాయం వచ్చే 18 దేవళాలను మాత్రమే వెబ్‌సైట్‌లో పెడతామన్నారు.

ఉ.9.40

అలాకాకుండా, మొత్తం ఈ 148 దేవళాలను, ఆస్తులను కూడా పరిరక్షించాల్సిన అవసరం ప్రభుత్వం మీద వుంది. కాబట్టి ఈ 148 దేవస్థానాల ఆస్తులన్నింటినీ కూడా ప్రజలందరికీ తెలిసేటట్లుగా వెబ్‌సైట్‌లో పెట్టాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా తూర్పు గోదావరి జిల్లా, కడియం మండలంలో, వీరవరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వుంది. 3.4 ఎకరాల భూమిని వేలం వేస్తే లక్షా ముప్పై ఏడు వేలకు కేదారనాథ్ గారనే వాళ్లు పాడారు. కానీ, అగ్రిమెంటంతా సంతకాలు అయ్యే పరిస్థితిలో మళ్లీ డెబ్బై వేలకే దాన్ని వేరే వాళ్లకిచ్చారనే ఆరోపణ వుంది. ఇది వాస్తవమా, కాదా, అనేది తెలియజేయాలని ఎండోమెంటు మినిస్టర్ గారిని కోరుతున్నాను. అదేవిధంగా, శ్రీకాళహస్తి దేవస్థానంలో ఈ రోజు అక్కడ రు. 40 కోట్ల విలువైనటువంటి సర్పదోష నివారణ పూజలు చేసేటువంటి భక్తులు వెండి నాగేంద్రుని ప్రతిమను ప్రజెంట్ చేస్తున్నారు. ఆ విధంగా ఈ రోజు సుమారు పదమూడు వేల కేజీల వెండి అక్కడ వుందని తెలుస్తోంది. ఇది వాస్తవమా, కాదా దీన్ని వెంటనే వేలం చేసి, తద్వారా వచ్చే ఆ నలభై కోట్ల రూపాయలను కూడా ఆ దేవస్థానానికే సద్వినియోగం చేయాలని నేను ఎండోమెంట్స్ మినిస్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, మీరు నా రెస్క్యూకే కాదండీ, ఈ రాష్ట్రంలో వుండేటువంటి ముక్కోటి దేవతలకు కూడా రక్షణ కావాలి. అదేవిధంగా మన ఎండోమెంట్స్ మినిస్టర్ గారికి కూడా మీరు రక్షణగా నిలవాలండీ. ఎందుకంటే.. పాప కార్యం జరిగింది. ఈ పాపం వల్ల ప్రజలు, భక్తులు కూడా నష్టపోతారు. అందుకే నేను మీ ద్వారా మంత్రి గారిని కోరేది. రాష్ట్రంలో దేవాలయాలకు సంబంధించిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఎంత వున్నాయి? వాటిల్లో ఎంత వరకు ఇప్పటిదాకా డ్రా చేసారు? ఎఫ్‌డిలు డ్రా చేయడానికి is there any specific authority? అలాగే స్పెసిఫిక్ ఎండోమెంట్స్ ద్వారా వచ్చినటువంటి వాటిని డ్రా చేసే అధికారం ప్రభుత్వానికి గాని, ఇంకెవరికైనా వుందా? స్పెసిఫిక్ ఎండోమెంట్స్ అంటే వాళ్ల ఆస్తుల్ని దానమిచ్చేదానికి స్పెసిఫిక్ ఎండోమెంట్స్ తయారుచేస్తారు. అటువంటి వాటిని కూడా డ్రా చేసే అధికారముందా? అదేవిధంగా శ్రీశైలంలో గాని, శ్రీకాళహస్తిలో గాని, విజయవాడ కనకదుర్గ దేవస్థానంలో గాని, సింహాచలంలో గాని ఎంతెంత ఎఫ్‌డిలు డ్రా చేసారో తెలియజేయాల్సిందిగా నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మళ్లీ నాకు అవకాశమివ్వమని మాత్రం కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం): స్పీకర్ సార్, అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: Let the signatories finish. Maheedhar Reddy garu..

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి : అధ్యక్షా, ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతంలో వుండే పార్వతీ మల్లేశ్వర దేవస్థానానికి సంబంధించి 14 లక్షల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్ అమౌంట్లను విత్‌డ్రా చేయడం జరిగింది. అలాగే ఆ దేవస్థానానికి సంబంధించిన 106 ఎకరాలు ఈ రోజు వరకు కూడా పూర్తి స్థాయిలో అక్రమణల్లో వున్నాయి. ఈ 14 లక్షల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్లను మీరు దేని కోసం విత్‌డ్రా చేసారు? తిరిగి మీరు చెప్పిన ఈ జీ.ఓ.ఎం.ఎస్.నెం.629 ప్రకారం మళ్లీ వీటిని స్పెసిఫిక్ పర్పస్ కోసం తీసినప్పుడు మళ్లీ వాటిని తిరిగి జమ చేయవలసిన బాధ్యత వుందా, లేదా అన్నది ఒకటి. రెండవది, టెన్త్ క్లాస్ చదివిన వాళ్లు ఈ రాష్ట్రంలో ఎన్ని దేవాలయాల్లో ఇ.ఓ.లుగా పనిచేస్తున్నారు? అంటే రూల్స్‌కి విరుద్ధంగా ఎంతమందిని ఇ.ఓ.లుగా అపాయింట్ చేయడం జరిగిందనే విషయాన్ని కూడా మంత్రి గారిని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

అలాగే, ప్రకాశం జిల్లాలో అతి ప్రాచుర్యం పొందిన వల్లూరమ్మ దేవస్థానంలో కూడా భక్తులు, రాష్ట్రం నలుమూలల నుంచి ఆ ప్రాంత హైవే మీదుగా పోతున్న భక్తులు అంతా కూడా అక్కడ పలు రూపేణా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్న మొత్తాన్ని కూడా డ్రా చేసిన మాట వాస్తవమేనా? ఈ డ్రా చేసిన అమౌంట్‌లు దుర్వినియోగమైన మాట కూడా వాస్తవమేనా? అని అడుగుతున్నాను. వీటికి మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించినంతవరకు ఇది విజయవాడలో వున్నటువంటి కనకదుర్గమ్మ టెంపుల్‌కు సంబంధించిన ప్రశ్న. కానీ, శ్రీధర్‌కృష్ణారెడ్డి గారు గాని, అట్లాగే మహీధర్‌రెడ్డి గారు గాని అన్ని దేవాలయాల విషయాన్ని కూడా వివరంగా అడుగుతున్నారు. అందువల్ల, ఏ దేవాలయాల్లో అవకతవకలు జరుగుతున్నాయంటున్నారో, ఏ దేవాలయాల సమాచారం కావాలో దాన్ని నేను పంపించడానికి సిద్ధంగా వున్నాను, దాని వివరాలు ఇవ్వవలసిందిగా కోరతాను.

రెండవ విషయమేమంటే దీన్ని టెండర్ల ద్వారా పిలిచారా, లేకపోతే నామినేషన్ మీద ఇచ్చారా అనే పాయింట్ వున్నది. కనకదుర్గ టెంపుల్‌కు సంబంధించినంతవరకు అన్నీ టెండర్లు పిలిచే, కార్యక్రమాలు చేపట్టడం జరిగిందనేది మనవి చేస్తున్నాను. దీనికి గాను మొత్తం డిపాజిట్లు ఎన్ని వున్నాయంటే రూ. 70 కోట్ల 30 లక్షల డిపాజిట్లు ఈ దేవస్థానానికి వున్నాయి. దానికి గాను 2006-2007 లో రూ. 49 కోట్ల 50 లక్షలు, 2007-2008 లో రూ. 50 కోట్ల 30 లక్షలు, 2008-2009 లో రూ. 61 కోట్ల 61 లక్షలు, మొత్తం రూ. 28 కోట్ల 59 లక్షల రూపాయల్ని ఇంతవరకు ఖర్చు చేయడం జరిగిందనేది మనవి చేస్తున్నాను. ఇంకా రూ రూ. 41 కోట్ల 80 లక్షల ధనం నిలవ వుందనే విషయం మీకు మనవి చేస్తున్నాను.

రెండవది, వివేకానందరెడ్డి గారు చెప్పడం స్పెసిఫిక్ జీఓల విషయంలో కమీషనర్‌కు అధికారం వున్నదా, లేదా అనే దాని మీద G.O.Ms.No.629, Revenue Endowments, dt.30.6.1989,Published in R.S. Department, A.P. Gazette dt.8.9.98 ప్రకారం కమీషనర్ గారు Fixed Deposits on the recommendations made by the Executive Officer చేయవచ్చు. అతనికి పవర్ వుందనే విషయం మనవి చేయాలి. స్పెసిఫిక్ అథారిటీ స్పెషల్‌గా ఏమీ లేదు. The Commissioner has got ample power to withdraw deposits on the basis of the recommendations made by the concerned C.E.O. ఇది పాయింట్ సార్.

ఇక మహీధర్‌రెడ్డి గారు కనిగిరిలో వున్నటువంటి దేవాలయం విషయం అడిగారు. వల్లూరమ్మ దేవస్థానానికి సంబంధించిన విషయం అడిగారు. ఇవన్నీ కూడా కావాలంటే ఇన్ఫర్మేషన్ సిద్ధంగా వుంది గాని, కనకదుర్గమ్మ దేవస్థానానికి సంబంధించిన ప్రశ్న కాబట్టి, మీరు అడగండి. ఖచ్చితంగా ఇన్ఫర్మేషన్ కావాలంటే తప్పకుండా నేను పంపిస్తాననే మాట మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మల్లాది విష్ణుగారూ...

శ్రీ గాదె వెంకట్‌రెడ్డి ః ఇంకొక విషయం అధ్యక్షా...

MR. SPEAKER : One minute. Minister wants to add something.

శ్రీ గాదె వెంకట్‌రెడ్డి ః శ్రీధర్ కృష్ణారెడ్డి గారు ఇంకొక ప్రశ్న వేసారు. ఇన్ని టెంపుల్స్ వున్నాయి. 37 వేల టెంపుల్స్ వున్నాయి. దీన్ని వెబ్‌సైట్‌లో పెట్టారా అనే ప్రశ్న వారు అడగడం జరిగింది. నేను కొత్తగా మంత్రివర్గంలోకి రాగానే, మేము జూన్ మాసంలోనే కీర్తి శేషులు డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు వున్నప్పుడు రెవ్యూ మీటింగ్ పెట్టాం, దాంట్లో ఒక నిర్ణయం చేసాం. ఏం నిర్ణయం చేసామంటే - ఈ రాష్ట్రంలో వున్న దేవాలయాల ఆస్థిపాస్తులు, బంగారం ఎంతుంది, వెండి ఎంత వుంది, ఎంత భూమి వుంది, ఎన్ని షాపులున్నాయి, ఈ విషయాలన్నీ కూడా క్రోడీకరించి ఒక వెబ్‌సైట్‌లో అక్టోబర్ 2, 2009 న పెట్టడం కూడా జరిగింది. వారికి విషయం తెలియదేమో! ఏ దేవాలయం ప్రాపర్టీ విషయం గాని, అన్నీ కూడా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుందనే మాట మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు ః స్పీకర్ సార్..

మిస్టర్ స్పీకర్ ః ఒక్క నిమిషం.. Malladi Vishnu garu is the native of that Constituency. I will give it to you.

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ సెంట్రల్)ః స్పీకర్ సార్, మంత్రి గారు కనకదుర్గ దేవస్థానానికి సంబంధించి దాదాపు రూ. 28 కోట్ల వరకు పని జరిగిందని, మిగతా పనులు జరగాల్సి వుందని చెప్పడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం గాని, మంత్రి గారు కాని ఫర్దర్‌గా జరగబోయేటువంటి పనులు భక్తుల నుంచి వచ్చేటువంటి విరాళాలతో చేయాలని చెప్పడమేమన్నా జరిగింది. లేకపోతే ఇప్పటివరకు ముందు 2007-2008 లో అనుకున్న ప్రకారం ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారానే అభివృద్ధి పనులు చేయడం కోసం ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేసారు. ఇది ఫిక్స్‌డ్ డిపాజిట్ల నుంచి కాకుండా భక్తుల నుంచి విరాళాలు సేకరించి ఇప్పుడనుకున్నటువంటి పనులన్నీ చేయడమంటే 10, 15 సంవత్సరాల సమయం పడుతుంది. కాబట్టి, దీని మీద మంత్రిగారు ఒకసారి చెబితే బాగుంటుంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు ః అధ్యక్షా, ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా వున్న డబ్బుని దగ్గరదగ్గర రూ. 28 కోట్లు డ్రా చేసామని మంత్రిగారు చెబుతున్నారు. కానీ, అక్కడ జరిగిన పనుల్లో పెద్ద ఎత్తున పుంఖానుపుంఖాలుగా జిల్లాలకు మేము వెళితే, ప్రతిరోజూ కూడా కనకదుర్గ దేవాలయానికి సంబంధించిన విషయాలు మా దృష్టికి వస్తున్నాయి. అన్నదానానికి సంబంధించి గానివ్వండి, ప్రొవిజనల్ స్టోర్స్‌కు సంబంధించి గానివ్వండి, లడ్డూల విషయంలో కూడా.. ఒక కళాయి లడ్డూలు చేస్తే, 700 లడ్డూలైతే, 1000 లడ్డూలు చేస్తారు. రోజుకు 30 కళాయిల చొప్పున, 300 లడ్డూలు, దగ్గరదగ్గర 15 వేల లడ్డూలు ఒక్కొక్కటి రూ. 5 చొప్పున, రూ. 75 వేల అవినీతి ఒక్క లడ్డూల్లోనే జరుగుతోంది.

అదేవిధంగా ప్రొవిజనల్ స్టోర్స్‌లో ప్రతిరోజూ లక్ష రూపాయలు చేతులు మారుతున్నాయి. దయచేసి, అన్నదానం, ప్రొవిజనల్ స్టోర్స్ విషయంలో మీరు చర్యలు తీసుకున్నట్లయితే, కోట్ల రూపాయల ఆదాయం మిగిలే పరిస్థితి వుంది. అదేవిధంగా జరిగిన పనులు చూస్తే రు. 28 కోట్లు చేసారు. అక్కడ ఇంతవరకు ఏ పని కూడా పూర్తి కాని పరిస్థితి వుంది. ఎన్ఎంఆర్ స్థాయి నుంచి ఒక వ్యక్తి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాకా అయ్యి అక్కడున్న వర్క్‌లన్నీ కూడా నామినేషన్స్ ప్రకారం పర్సంటేజీలు, కమీషన్లతో చేయిస్తుండటంతో కనకదుర్గమ్మ అమ్మవారి డబ్బు దుర్వినియోగం అవుతోంది. మంత్రిగారిని నేను అడిగేదేమంటే - ఎన్ని కోట్ల రూపాయల అభివద్ధి పనులు అక్కడ జరుగుతున్నాయి? ఇప్పటిదాకా రు. 28 కోట్లు పోను, రాష్ట్ర ప్రభుత్వం నుంచి మీరేమిస్తున్నారు? అదేవిధంగా అక్కడ ఏమాత్రం కూడా కమిటీ లేకపోవడం వల్ల వైదిక విషయాలకు సంబంధించి రోజూ కూడా ఉద్యోగస్తులకు గాని, పూజారులకు గాని, ఇ.ఓ.కు గాని చాలా రకాలైన ఇబ్బందులున్నాయి. ఎంతో పవిత్రత కలిగిన చోట, రాష్ట్ర వ్యాప్తంగా అమ్మవారి భక్తులు బాధపడే విధంగా, అమ్మవారికిచ్చిన డబ్బులు కూడా దుర్వినియోగమయ్యే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. దయచేసి మంత్రి గారిని కఠినంగా దీని మీద యాక్షన్ తీసుకోమని డిమాండ్ చేస్తున్నాను.

ఉ.9.50

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఖచ్చితంగా మా రిస్క్‌కి రావాలి సార్.. అంతేకాదు, ఈ రాష్ట్రంలోని ముక్కోటి దేవతలు సార్.. మొత్తం హౌస్ కూడ అందరి దేవతల రిస్కుకి రావాల్సిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్ : రిస్క్ కాదు **rescue** కి..

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అదే సార్.. ఒక్కరవ్వ స్పెల్లింగ్ మిస్టేక్ సార్. స్పెల్లింగ్ మిస్టేక్స్ కూడా పట్టుకుంటే ఎట్లా..సార్..

మిస్టర్ స్పీకర్ : సరే..

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఒకే ఒక్క దేవస్థానంలో రూ.28 కోట్లను విత్‌డ్రా చేశారని మంత్రిగారు సమాధానమిచ్చారు, అది కూడా ఒక్క దేవస్థానంలోనే జరిగింది. అటువంటిది, రాష్ట్రం మొత్తంలో ఉండేటువంటి దేవస్థానాలలో ఎన్ని కోట్ల రూపాయలు ఈవిధంగా ఎఫ్‌డీలను డ్రా చేశారు? అలాగే అర్చిక ఫండ్‌ను డ్రా చేయడం, అది మాత్రమేకాకుండా పడితరం ఎఫ్‌డీలను కూడా డ్రా చేసేటువంటి పరిస్థితి ఈరోజున ఎండోమెంట్ డిపార్ట్‌మెంటులో ఉంది. దీనికంతా ఒకరే కారణం, ఏవిధమైన సందేహం అవసరంలేదు, నేను నిజంగా చెబుతున్నాను, ఒక్క విషయాన్ని మాత్రం మనం గుర్తుపెట్టుకోవాలి. అన్నమయ్య.. వెంకటేశ్వర స్వామిని కోరుకునేవాడు.. బ్రహ్మకడిగిన పాదమూ.. అని.. అలాగే శ్రీ భక్త రామదాసుగారూ... నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లి అని కీర్తించేవారు.. ఈరోజు అర్చకులందరు మముబ్రోవరా సుందరా.. సుందరవదనా.. అని కీర్తిస్తున్నారు. అలాగే.. సిబ్బంది కోరుతుంది, మా విన్నపాలు వినవా సుందరయ్యా.. అని ... ఇటువంటి కమీషనర్ బహుశా.. ఇంకెక్కడా దొరకడు సార్..

MR.SPEAKER : Please let's not take names. If you want anything give it in writing.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : వద్దు సార్.. పేరు వద్దులే సార్.. వద్దొద్దు..

MR.SPEAKER : If you want anything give it in writing.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఎవరైనా దేనిగురించైనా ఒక సిఫార్స్ అంటూ వచ్చిందంటే, మంత్రై ఉండొచ్చు, ఎమ్మెల్యేలై ఉండొచ్చు ఎవరైనా అయివుండవచ్చు. ఆ ఫైల్ మాత్రం అయిపోతుంది. అటువంటి పరిస్థితులు సార్.. అన్ని దేవస్థానాలలో, ఎండోమెంట్ కాంట్రిబ్యూషన్ గాని, సిబీఐఎఫ్ఎస్‌గాని, ఏదైనా కట్టేదానికి సిద్ధంగా ఉందిగాని..

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి..

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : కంక్లూడ్ చేస్తున్నాను సార్.. ఇది దేవాలయాలకు సంబంధించిన అంశం సార్.. దేవుళ్లవి సార్.. నోరులేనోళ్లు సార్..

మిస్టర్ స్పీకర్ : 344 లో రండి, డిమాండ్స్‌లో మాట్లాడుదురు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : ఆ దేవుళ్లే ఇప్పుడు నా నోటితోటి చెప్పిస్తున్నారు సార్.. ఇది నేను చెప్పడం లేదు. ఆ దేవుళ్ల మొరసార్ ఇది.. మీరందరూ వినాలి. నేను అందుకే చెబుతున్నాను. కాంట్రిబ్యూషన్‌గాని, సీబీఐఎఫ్ఎస్‌గాని, అరటికాయ వెల్ఫేర్ ఫండ్‌గాని, ఏదైనా ఒక పది స్పెసిఫిక్ దేవస్థానాలు కట్టేదానికి సిద్ధం, కాని ఒకటి మాత్రం మేమందరం కూడా కట్టడానికి బాధపడుతున్నాం. ★★*మాత్రం మేము కట్టలేని కాంట్రిబ్యూషన్ సార్...

MR.SPEAKER: It will not go on record. Give it in writing to the Minister.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : సార్..సార్..

మిస్టర్ స్పీకర్ : శ్రీధర్‌కృష్ణారెడ్డిగారూ...

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : సార్..సార్.. అయిపోయింది సార్..

మిస్టర్ స్పీకర్ : మీకు ఏమైనా సమస్యలుంటే రైటింగ్‌లో సంబంధిత మంత్రిగారికి ఇవ్వండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : నా డిమాండ్ చెప్పాలి కదా సార్.. నేను లేస్తేనే మాట్లాడకుండా మీరు నన్ను ఆపేస్తున్నారు.. ఎందుకు సార్? ఈ మధ్య కాలంలో నా క్వశ్చన్స్ అన్ని చర్చకురాకుండా పోయాయి, నాలుగు క్వశ్చన్స్ పోయాయి సార్..

MR.SPEAKER: You are a Senior Member.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : నేనుగా మాట్లాడటం లేదు. దేవుళ్లు అనుకునేది చెబుతున్నాను. ప్రతి రోజు దేవాలయానికి పోయేది దానికేసార్? వాళ్ల మాట విని చెబుతున్నాను. ఏ ఆడిట్ అభ్యంతరాన్ని కూడా పట్టించుకోలేదు. అందుకే నేను డిమాండ్ చేస్తున్నాను. ఈ రాష్ట్రం మొత్తం మీద ఇన్ని కోట్ల ఎఫ్‌డీలను డ్రా చేయడానికి అధికారం ఎవరిచ్చారు? ఏ జివో ఉన్నప్పటికీ, దీనికి గవర్న్‌మెంట్ పర్మిషన్ అవసరమా లేదా? అవసరం గనుక ఉంటే.. దీనికి కమీషనరే ఛైర్మన్ సార్.. ప్రిన్సిపల్ సెక్రటరీ ఛైర్మన్, యువోగారు, అలాగే కమీషనర్ గారూ..

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : వేణుగోపాల స్వామి దేవాలయం గురించి చెప్పండీ.. (శ్రీ ఆనం వివేకానంద రెడ్డి గారిని ఉద్దేశించి) (మైక్ లేకుండా)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : ముద్దు కృష్ణమ, అలా మాట్లాడకు నాకు సమయం తక్కువగా ఉంది.

* Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్ : శ్రీధర్‌కృష్ణారెడ్డిగారూ...

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : సార్.. సార్...

మిస్టర్ స్పీకర్ : ఎస్..

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారిని మరొక చిన్న విషయాన్ని అడుగుతాను. రాష్ట్రంలోని దేవస్థానాలలోని డిపాజిట్ల గురించి అడిగాను, ఈ క్వశ్చన్‌లో ఉంది, అందుకని, నెల్లూరులో ఉండే రాజరాజేశ్వరి దేవస్థానాన్ని కూడా వదలలేదు. అది చిన్న దేవాలయం.

మిస్టర్ స్పీకర్ : మీరు షార్ట్ డిస్కషన్ 344లో రండి, శ్రీధర్‌కృష్ణారెడ్డిగారూ.. మాట్లాడండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : సార్..సార్..

MR.SPEAKER: I have given enough opportunity Vivekananda Reddy garu You should not misuse the mike. మైక్ ఇచ్చినప్పుడు సమయాన్ని సక్రమంగా ఉపయోగించుకోండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఇన్ని లక్షలు, ఇన్ని కోట్ల రూపాయల ఎఫ్‌డీలను పనుల కోసం డ్రా చేశారు. "పనుల కోసం ఎఫ్‌డీలను డ్రా చేయవచ్చుగానీ.. ఎఫ్‌డీలు ఎంత ఉన్నయో చూసుకొని, ఆ ఎఫ్‌డీల మోయనం పనులు పెట్టించేటువంటి విధానం, ఆ విధానాన్ని అనుసరించిన కమీషనర్ మీద, మీరు ఎంక్వయిరీ వేయమని, వారి మీద చర్యలు తీసుకోమని " డిమాండ్ చేస్తున్నాను. దీనికి మంత్రిగారు ఖచ్చితంగా జవాబు చెప్పాలి.

శ్రీ శ్రీధర్‌కృష్ణారెడ్డి : అధ్యక్షా, కనకదుర్గమ్మ గుడిలో రూ.28 కోట్లు డ్రా చేశారని మంత్రిగారు చెప్పారు. ఈ సంవత్సరం దానిలో దుర్వినియోగం జరిగిందని చెప్పి, కనకదుర్గమ్మగారు ఆగ్రహించి, ఈ సంవత్సరం కృష్ణానది ఉగ్రరూపందాల్సింది. దాని మీద ఎంక్వయిరీ వేయమని నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఎందువల్లంటే, అక్కడ సరైన ఇంజనీయర్ లేడు, అక్కడ సరిగ్గా పనులు జరగడం లేదు. ఎందువల్లంటే కట్టిందే పగలగొట్టి మళ్లీ కడుతున్నారు. కాబట్టి, దాని మీద ఒక మంచి ఇంజనీయర్‌ను పంపించి, శాస్త్రీయంగా, వాస్తు ప్రకారంగా ఏమి అవసరముందో చూసి, దాని మీద పనులు చేయమని చెప్పండి.

అదేవిధంగా, తిరుమల తిరుపతి దేవస్థానంలో, ఇక్కడ ఉండే శాసన సభ్యుల ఫోన్ నంబర్లన్నీ అక్కడ ఇవ్వమనండి. ఎందువల్లంటే, మేము ఫోన్‌చేస్తే అక్కడ ఫోన్ ఎత్తుకోవడం లేదు. మేం వెళ్లాలంటే కూడా... (మైక్ కట్ అయ్యింది)

మిస్టర్ స్పీకర్ : అది డిఫరెంట్ సబ్జెక్ట్.. ఎస్... మినిస్టర్ గారూ..

శ్రీ శ్రీధర్‌కృష్ణారెడ్డి : నేను ఎండోమెంట్ మినిస్టర్ గారికి తెలియజేస్తున్నాను. ఎందువల్లంటే, ఫోన్ చేస్తే ఫోన్ తీయడం లేదు. మొత్తం శాసన సభ్యుల, శాసన మండలి సభ్యుల యొక్క ఫోన్ నంబర్లు అక్కడి అధికారులకు ఇచ్చి, మేం ఫోన్ చేస్తే .... (మైక్ కట్ అయ్యింది)

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, శ్రీ ఆనం వివేకానంద రెడ్డిగారు చాలా చక్కటి పరిభాషలో ఉపన్యాసం చెప్పారు, చాలా సంతోషకరమైన విషయం. కాని ఒకటి మాత్రం మనవిచేస్తున్నాను, ఏదైతే ఆయన అనుకుంటున్నారో.. ఏదైతే ఎలిగేషన్ ఆయన చేశారో.. ఈనాడు ఆ కమీషనర్‌గారు అక్కడ లేరు, ట్రాన్స్‌ఫరైపోయారనే విషయం మీ కందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : కమీషనర్ ట్రాన్స్‌ఫరై వెళ్లిపోతే పాపాలు పోతాయా సార్.. చెప్పండీ..

Mr.SPEAKER: Vivekananda Reddy garu.. Please take your seat.

శ్రీ గాదె వెంకటరెడ్డి : మొత్తం మీద రాష్ట్రంలో ఉండే ఎఫ్‌డీఆర్‌ల విషయంలో కమీషనర్‌గారికి పవర్స్ ఉన్నమాట వాస్తంగా చదివి వినిపించాను. కాని, ఏ దేవాలయంలో ఎన్ని ఎఫ్‌డీఆర్‌లను విత్‌డ్రా చేసినారు? ఏ విధంగా ఖర్చుచేశారనే విషయం నా దృష్టికి వచ్చినపుడు, ఈ విషయాలను గురించి మా సెక్రటరీగారికి కూడా చెప్పాను, తప్పకుండా విచారణ జరిపించమని, ఎవరు ఎట్లా డ్రా చేసినారు? ఏ పనులకు ఖర్చు పెట్టారు? ఎందుకు ఖర్చుపెట్టవలసి వచ్చింది? ఎఫ్‌డీఆర్‌లు ఎందుకు విత్‌డ్రా చేయవలసివచ్చిందనే విషయంపై కూడా తేది.21.12.2009 నాడే నోట్ కూడా పంపించాననే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒక్క మాట మాత్రం మనవిచేస్తున్నాను, అక్కడ ఉన్న యువోగారుగాని, ఏదైతే గౌరవ శాసన సభ్యులు చెబుతున్నారో.. ఆ యువోగారు ఈనాడులేరు, ఎవరైతే ఇంజనీయర్ అని గౌరవ సభ్యులు చెబుతున్నారో.. ఆయనా కూడా లేరు.. ట్రాన్స్‌ఫరై వెళ్ల పోయారు. ఆ విషయం నా దృష్టికి వచ్చిన వెంటనే ఆ యూవోను, ఆ ఇంజనీయర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశాం. ఈ అవకతవకలన్నీ కూడా జరగకుండా ఉండటానికిగాను, ఈ కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందనే మాట మనవిచేస్తున్నాను. తరువాత, ఎంక్వయిరీ వేస్తే బాగుంటుందనే విషయం కూడా గౌరవ సభ్యులు వివేకానంద రెడ్డిగారు అడిగారు. నేను అంటున్నాను.. ఏ విషయాలలో తప్పుచేశాడు అనే విషయం గనుక, మాకు స్పెసిఫిక్‌గా ఇచ్చినట్లయితే తప్పకుండా దానిని ఎంక్వయిరీ చేయిస్తాను, తప్పక ఆతడి మీద చర్య తీసుకోవాల్సిన పరిస్థితి వస్తే, if the documentary evidence is available, we will not hesitate to order for enquiry. We gave specific instructions..

మిస్టర్ స్పీకర్ : వివేకానంద రెడ్డిగారూ.. లిఖితపూర్వకంగా ఆ సమాచారాన్ని మంత్రిగారికి ఇవ్వండి.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఆనం వివేకానంద రెడ్డిగారు తనకు అవకాశమివ్వాల్సింది గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKER: Let the Minister conclude Vivekananda Reddy garu. Please take your seat.

ఉ.10.00

శ్రీ గాదె వెంకట రెడ్డిః వర్క్స్ అన్ని టెండర్ మీద జరుగుతున్నాయా లేక ఇంకే విధంగా జరుగుతున్నాయనే మాట కూడా సభ్యులు అడిగారు. టెండర్లను కాల్ ఫర్ చేసిన తర్వాతనే సంబంధిత పనులన్ని పూర్తి చేయిస్తున్నామని మీకు మనవి చేస్తున్నాను. ఏవైనా చిన్న *పనులు అంటే పది, ఇరవై వేల రూపాయల పనులు ఉంటే ఎవరికైనా చెప్పి చేయించడం తప్పితే మేజర్ వర్క్స్ అన్ని అంటే ఇరవై ఎనిమిది కోట్లకు సంబంధించిన* పనులన్నింటిని టెండర్స్ కాల్ ఫర్ చేసి వాటిని ఆమోదించిన తర్వాతనే ఎగ్జిక్యూషన్ జరుగుతుందనే మాట మీకందరికి మనవి చేస్తున్నాను. దాని గురించి మీరు అన్యదా భావించవలసిన అవసరం లేదు. ఏ దేవాలయంలోనైనా సరే ఫలానా వ్యక్తి అక్రమంగా డబ్బు తింటున్నాడు, తప్పు చేస్తున్నాడని మా దృష్టికి తీసుకొస్తే మేం యాక్షన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. అంతే కాకుండా appropriate severe action both civil and criminal will be taken against anybody, who mis-appropriated the properties of temples.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, ఒక మహానుభావుడు నాలుగు నెలలో రిటైర్ అవుతారు, నా దగ్గర వారి అవినీతికి సంబంధించిన ఎవిడెన్స్ కూడా వున్నది. ఆయన ఎంతటి దుర్మార్గులంటే......................

MR.SPEAKER: No, I will not allow you.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, ఒక్క నిమిషం నన్ను చెప్పనివ్వండి.

MR.SPEAKER: No, I am not allowing you

ప్రశ్న నెం.42(1505)
Question No. 42(1505) is postponed at the request of the Member.

Question No.43(1586) Minister for Transport.

## ఆర్.టి.సి. ఉద్యోగులకు వేతన పెంపు

ప్రశ్న నెం . 43(1586),

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడా)– గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ ) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే 39 శాతం వేతనంతో పోల్చుకుంటే ఆర్టిసి ఉద్యోగులకు 15 శాతం మాత్రమే పెంచిన కారణంగా వారు అశాంతికి గురవుతున్నారన్న విషయం వాస్తవమేనా,

ఆ ) వివక్షత చూపకుండా ఉండడానికి తీసుకున్న చర్యలేమిటి ?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ) :**

అ ) లేదండీ. మూలవేతనంలో 24 శాతం చొప్పున ఫిట్‌మెంట్ ప్రయోజనంతో వేతన స్కేళ్లను సవరించడమయింది. గుర్తింపు పొందిన యూనియన్, యాజమాన్యాల మధ్య కుదిరిన రాజీ

ఆధారంగా ఈ సవరణను చేయడమయింది.

ఆ ) ఏపిఎస్ఆర్‌టిసిలో వేతన స్కేళ్ల సవరణ ప్రతి 4 సంవత్సరాలకు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సాధారణంగా ప్రతి 5 సంవత్సరాలకు వేతన స్కేళ్లను సవరించడం జరుగుతున్నది. గత సవరణను 1.4.2005 న సవరణ చేయడమయింది. 1.4.2009 న సవరణ చేయవలసి వుంది. 1.4.2009 నుండి ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని 22.1.2010 న ప్రస్తుత సవరణను చేయడమయింది. అందుచేత, వివక్షత ఏమీలేదు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఆర్‌టిసి అనేది ప్రభుత్వరంగ సంస్థ. రాష్ట్ర ప్రభుత్వ శాలలో పనిచేసే ఉద్యోగులకు 39% వరకు వేతనాలను పెంచడం జరిగింది. కాని, ఆర్‌టిసి సంస్థలలో పని చేసే ఉద్యోగులకు, కార్మికులకు మాత్రం 24% మాత్రమే పెంచడం జరిగింది. వాస్తవంగా ఆర్‌టిసి సంస్థలో పనిచేసే కార్మికులకు మిగతా ప్రభుత్వోద్యోగులకంటే శారీరక, మానసిక శ్రమ ఎక్కువగా ఉంటుంది. అటువంటప్పుడు మరి ఆర్‌టిసి సంస్థలో పని చేసే ఉద్యోగులకు ఎందుకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు? ఆర్‌టిసి సంస్థలో పనిచేసే ఉద్యోగులు కూడా భార్యా బిడ్డలను పోషించుకుని, పిల్లలను చదివించుకోవాల్సి వుంటుంది కాబట్టి వ్యత్యాసమన్నది సరైంది కాదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగా వేతనాలు సవరించారో అదే పద్ధతిలో అంటే 39% బెనిఫిట్‌ను ఆర్‌టిసి సంస్థలో పనిచేసే వారికి కూడా కల్పించడానికి ప్రయత్నం ఎందుకు చేయడం లేదని అడుగుతున్నాను.

ఆర్‌టిసి సంస్థలో దాదాపు 21,000 పోస్టులు వివిధ రకాల క్యాటగిరీలకు సంబంధించి ఖాళీగా ఉన్నాయి. 21,000 ఖాళీగా ఉన్న పోస్టులను 2005 సంవత్సరం నుంచి రెగ్యులర్ అపాయింట్‌మెంటు ఇవ్వకుండా కేవలం కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయించుకుని అతి తక్కువ వేతనాలను వారికి చెల్లించడం జరుగుతున్నది. ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేసే ఉద్యోగులను, కార్మికులను ఈ విధంగా అన్యాయం చేయడం సరైన పద్ధతి కాదు. కాంట్రాక్టు పద్ధతిలో పని చేసే ఉద్యోగులు రెగ్యులరైజ్ చేయమని అడుగుతున్నారు. ఎందుకంటే పర్మినెంట్ పోస్టులు, ఖాళీగా ఉన్న పోస్టులు గనుక ఆర్‌టిసి యాజమాన్యం పోస్టుల భర్తీ విషయమై, ఎవరైతే కాంట్రాక్టు పద్ధతిలో సంస్థలో పనిచేస్తున్నారో వారిని రెగ్యులరైజ్ చేయడానికి పర్మిషన్ కొరకు ప్రభుత్వానికి లెటర్ వ్రాయడం జరిగింది. కాబట్టి ఆర్‌టిసిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఖాళీగా ఉన్న రెగ్యులర్ పోస్టులలో భర్తీ చేసి వారిని పర్మినెంట్ కార్మికులుగా గుర్తించాలి. మిగతా ప్రభుత్వోద్యోగులతో పాటు ఆర్‌టిసి ఉద్యోగుల వేతనాలను కూడా సవరించడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు, ఎందుకు వీళ్లను పర్మినెంట్ చేసుకోవడం లేదని అడుగుతున్నారు.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య(సత్తుపల్లి): అధ్యక్షా, ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న ఉద్యోగస్థులకు, కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగస్థులకు బెనిఫిట్స్ విషయంలో చాలా తేడాలు ఉన్నాయి. ప్రభుత్వ రంగంలో పనిచేసే ఉద్యోగస్థులు రిటైర్ అయినప్పుడు వారికి నెల, నెలా వచ్చే పెన్షన్ కానివ్వండి , రిటైర్‌మెంట్ బోనస్ కానివ్వండి బెనిఫిట్ పెద్దయెత్తున వస్తుంది. కాని కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాకపోవడం మూలంగా వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగా 39% మూలవేతనంలో పెంచి ఇస్తున్నారో అదే విధంగా కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.బి.చంద్రావతి(వైరా): అధ్యక్షా, ఆర్‌టిసిలో పని చేసే ఉద్యోగులను on par with State Government ఉద్యోగులతో పోల్చి చూస్తే దాదాపు 15% ఇంక్రిమెంట్‌లో లెస్ వున్నది.

మన రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పనిచేసే అటెండర్‌కు గాని స్వీపర్‌కు గాని కనీస వేతనం రూ. 7,200/- వస్తుంటే, ఆర్‌టిసి సంస్థలో పనిచేసే రెగ్యులర్ కండక్టర్‌కు గాని, డ్రైవర్‌కు గాని, మెకానిక్‌కు గాని కేవలం రూ. 5,100/- వస్తున్నది. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పుడు ఇంత తక్కువ జీతం చెల్లిస్తే వారికి ఏ రకంగా సరిపోతుందని అడుగుతున్నాను.

ఆర్‌టిసిలో పనిచేసే ఉద్యోగులు ఇరవై నాలుగు గంటలు కష్టపడుతుంటారు. వారికి Mind and body attention తప్పనిసరిగా ఉండాలని కండిషన్‌లో ఉంటుంది. అందువల్ల నేను ప్రభుత్వానికి రెండు మేజర్ సజషన్స్ ఇవ్వాలనుకుంటున్నాను. ఎందుకంటే ఆర్‌టిసికి అక్రమ రవాణా గురించి రూ. 15 వందల కోట్లు నష్టం వస్తున్నది. అందువల్ల కాంట్రాక్ట్ క్యారేజ్ పర్మిట్‌ను గనుక మనం స్ట్రిక్ట్ చేయగల్గితే ఆర్‌టిసికి వస్తున్న నష్టాన్ని మనం గెయిన్ చేయొచ్చు. అదే విధంగా చెకింగ్ విషయానికొస్తే ఇప్పటి వరకు మనకు టికెట్ స్క్వాడ్ మాత్రమే ఉన్నది కనుక చెకింగ్ ఇన్‌స్పెక్టర్‌ను గనుక మనం పెట్టి వెహికల్ చెకింగ్ చేస్తే దీనిని నివారించవచ్చు.

అదే విధంగా పన్నెండు లక్షల నుండి పద్నాలుగు లక్షల కిలో మీటర్లు తిరిగిన బస్సులను ఆక్షన్ పెడుతున్నాము. ఈ బస్సులను ఆక్షన్ పెట్టకుండా గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ క్రింద గనుక మనం కన్‌వర్ట్ చేసుకోగలిగితే దాదాపు ప్రభుత్వానికి 350 కోట్ల రూపాయల నుండి 450 కోట్ల రూపాయల వరకు లాభం వస్తుంది.

మిస్టర్ స్పీకర్: మీరు మీ సజషన్స్‌ను సంబంధిత మినిస్టర్ గార్కి రిటన్‌గా పంపించండి. Next Konda Surekha Garu.

శ్రీమతి కొండా సురేఖ(పర్కాల): అధ్యక్షా, ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులకు రిటైర్ అయ్యే ముందు సంబంధిత ఉద్యోగి యాక్సిడెంటల్‌గా గాని, న్యాచురల్ గా గాని చనిపోతే కంపాషినేట్ గ్రౌండ్ క్రింద వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే అవకాశం వుంది. ఆర్‌టిసి అనేది కార్పోరేషన్ కాబట్టి అటువంటి అవకాశం లేదు. ఆర్‌టిసిలో పనిచేసే ఉద్యోగి రిటైర్‌మెంట్ కంటే ముందు చనిపోతే వారి కుటుంబ సభ్యులు అనాథలుగా మారే అవకాశాలున్నాయి. కాబట్టి, ఈ విషయాన్ని పరిశీలించి కంపాషినేట్ గ్రౌండ్ మీద ఉద్యోగాలు ఇప్పించే ఏర్పాటు చేస్తే బాగుంటుదని నా ఉద్దేశ్యం.

ఉ. 10.10

MR.SPEAKER: You are a very senior and a very knowledgeable Member. Yes. చివరిగా పల్లె రఘునాథరెడ్డి గారు,

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి): సార్, గతంలో దివంగత డా.వై.యస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు రాష్ట్ర రోడ్డు రవాణా మీద సమగ్రమైన నివేదిక ఇచ్చేందుకు కర్నాటక రాష్ట్ర రాజధాని అయిన బెంగుళూరులోని ఐ.ఎ.ఎం.సంస్థకు ముప్పై ఎనిమిది లక్షల రూపాయలు వెచ్చించడం జరిగింది. ఆ సంస్థ ఆర్.టి.సి. మీద ఏమైన ఇప్పటి వరకు నివేదిక ఇచ్చిందా, ఒకవేళ నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చివుంటే

దాన్ని అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? రెండవది ఆర్.టి.సి. సంస్థ ఉద్యోగులకు జీతాలు పెంచకపోవడానికి కారణం సంస్థకు వస్తున్న నష్టాలే కారణమని ప్రభుత్వం చెబుతుంది. ఈ ప్రభుత్వంలో ఆర్.టి.సి.లో ఫైవ్ టైర్ సిస్టమ్ ప్రస్తుతం వున్నది. అంటే డి.ఎమ్., ఆర్.ఎమ్., సీనియర్ మేనేజర్, ఇ.డి., హెడ్ ఆఫీస్‌గా వున్నది. దీన్ని త్రీ టైర్ సిస్టానికి తగ్గించి ఆర్.టి.సి.ని లాభాల వైపు మళ్లించే ఆలోచన ప్రభుత్వానికి ఏమైన వుందా. మూడవ విషయం, మామూలుగా ఆర్.టి.సి.కి ప్రభుత్వం ఫైనాన్షియల్ సపోర్ట్ ఇవ్వనటువంటి మాట వాస్తవమేనా? మెట్రో రైల్వేస్‌కు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయల గ్రాంటు ఇస్తున్నారు, కానీ అందులో కేవలం 1.50 లక్షల మంది మాత్రమే ప్రయాణం చేస్తున్నారు. కానీ............

మిస్టర్ స్పీకర్: రఘునాథరెడ్డి గారు ప్రశ్న ఆర్.టి.సి. ఉద్యోగస్థులకు సంబంధించిన జీతాల గురించి కానీ మీరు జనరల్ డిస్‌కషన్‌లోకి తీసుకెళ్లుతున్నారు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: కానీ, సంస్థలో మూడు వేల పైచిలుకు వున్న ఆర్.టి.సి. బస్సుల్లో ముప్పై అయిదు లక్షలకు పైగా ప్రయాణికులు ప్రయాణం చేసే ఆర్.టి.సి.కి ఒక పైసా కూడా గ్రాంటు ప్రభుత్వం ఇవ్వని మాట వాస్తవమేనా? ఈ సందర్భంగా ఒక విషయం ముఖ్యమంత్రిగారు, ఏమిటంటే, తమిళనాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిగారు వారి జన్మదిన సందర్భంగా వెయ్యి బస్సులను ఆర్.టి.సి.కి ఇచ్చారు. అదే విధంగా కర్నాటక రాష్ట్రంలో కూడా మాజీ ముఖ్యమంత్రి గారైన శ్రీ కుమారస్వామి గారు వంద బస్సులను ఆర్.టి.సి.కి ఇచ్చారు. కావున తమరు ఏమైనా మీ జన్మదిన సందర్భంగా దయతో రాష్ట్రంలోని పేద ప్రజానీకానికి సేవ చేసే ఈ ఆర్.టి.సి.కి ఏమైనా జన్మదిన కానుకగా ఇచ్చేది వుందా. రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో సంభవించిన బంద్‌ల సందర్భంగా ఆర్.టి.సి.కి చాలా నష్టం వాటిల్లింది.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చొండి రఘునాథ రెడ్డి గారు. మినిస్టర్ గారు సమాధానం చెబుతారు.

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు: అధ్యక్షా, ప్రధానంగా కామ్రేడ్ రంగారెడ్డి గారు వేసినటువంటి ప్రశ్న ఆర్.టి.సి.లో సిబ్బందికి వేతన పెంపుకు సంబంధించిన ప్రశ్న. అసలు వారు వేసిన ప్రశ్నలో కూడా పదహేను శాతమే పెంచారని వేశారు. పదహేను శాతం కాదు, ఇరవై నాలుగు శాతం.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సార్, మేము ఇరవైనాలుగు శాతమనే వేశాం.

శ్రీ శత్రుచర్ల విజయ రామారాజు:మీరు వేసిన ప్రశ్నాపత్రం చూసుకోండి రంగారెడ్డి గారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సార్ అచ్చు తప్పు పడింది. మేము ప్రశ్నలో ఇరవై నాలుగు శాతమనే వ్రాయడం జరిగింది.

శ్రీ శత్రుచర్ల విజయ రామారాజు: అందుకు నేను బాధ్యుడిని కాను. ఇప్పుడు ఆర్.టి.సి. గురించి గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, ఆర్.టి.సి. అనేటటువంటిది స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కు ఒక కార్పొరేషన్. ప్రభుత్వ యాజమాన్య సంస్థ. వాళ్ల తాలూకు జీతాలు పెంపుదల అనేటటువంటిది ఏమిటంటే, ఒక పి.డి.యాక్ట్ వున్నది. ఆ పి.డి.యాక్ట్ ప్రకారం ఆర్.టి.సి. ఉద్యోగస్థులకు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి

జీతాలు పెంచడం జరుగుతుంది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జీతాలు పెంచడం జరుగుతుంది. ఏదైతే ఇప్పుడు ఆర్.టి.సి. ఉద్యోగస్థులకు జీతాల తాలూకు పెంచినటువంటి ఇరవై నాలుగు శాతం పెంపుదల అనేది ఆర్.టి.సి. చరిత్రలో ఇంత పెద్దయెత్తున ఎప్పుడు కూడా పెంపుదల జరగలేదు. ఈ క్రెడిట్ అంతా గౌరవ ముఖ్యమంత్రిగారైనటువంటి డా.రోశయ్య గారికే దక్కుతుంది. వారు చొరవ తీసుకుని ఈ పెంపుదల చేశారు. గతంలో ఆర్.టి.సి. సిబ్బందికి పెంచినది తొమ్మిది శాతం ఒక పర్యాయం, మరొసారి పన్నెండు శాతం మాత్రమే జీతాలు పెంచడం జరిగింది. అందుచేత ప్రభుత్వం ఈ విధంగా అధికంగా ఇరవై నాలుగు శాతం పెంపుదల ఆర్.టి.సి. సిబ్బందికి చేశామో అప్పుడు గుర్తింపు పొందిన ఆర్.టి.సి. కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచాయి. ఎక్కడ కూడా ఆ సంఘాలు అసంతృప్తిని వ్యక్తం చేయలేదు. వాళ్లంతా హర్షాన్ని వ్యక్తం చేశారు. తదుపరి గౌరవ సభ్యురాలు, డా. బి.చంద్రావతి గారు మరియు మిగిలిన గౌరవ సభ్యులు అడినటువంటి విషయాలను ఆర్.టి.సి.కి సంబంధించినవి ఏమైనా వుంటే వాటిని లిఖితపూర్వకంగా నాకు పంపినట్లైతే, వాటిపై సత్వర చర్యలు గైకొని వారికి సమాచారాన్ని పంపగలను. అదేవిధంగా గౌరవ సభ్యురాలు, శ్రీమతి కొండా సురేఖ గారు చెప్పినటువంటి విధంగా ఆర్.టి.సి.లో పనిచేస్తూ మరణించిన సిబ్బంది తాలూకు వారి కుటుంబంలోని వారు ఎవరైతే అర్హులు వున్నారో, అంటే కట్ ఆఫ్ డేట్ ఒకటి పెట్టి, 2008వ సంవత్సరం సెప్టెంబర్ మాసం చివరి నుండి కుటుంబంలో అర్హులైన వారందరికి కూడా ఉద్యోగాలు ఇస్తున్నాం. అలాగే గౌరవ సభ్యులు, శ్రీ పల్లె రఘునాధరెడ్డి గారు ప్రశ్నకు సంబంధంలేని చాలా విషయాలను మా దృష్టికి తీసుకువచ్చారు. అయినప్పటికీ, ఆ ప్రశ్నలను వేరే రూపంలో వేసినట్లైతే, ప్రభుత్వం సమాధానం చెప్పేందుకు సిద్ధంగా వుంటుంది.

మిస్టర్ స్పీకర్: రంగారెడ్డి గారు,

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సార్, ఇప్పుడు ఆర్.టి.సి.సంస్థ కూడా ప్రభుత్వ రంగ సంస్థే. సంస్థ ఆస్తులు కూడా ప్రభుత్వ ఆస్తులే. రెండవది ఏమిటంటే, కార్పొరేషన్ ఉద్యోగస్థులు, కార్మికులు శారీరక శ్రమ కంటే మానసి కమైనటువంటి శ్రమ ఎక్కువ. అదే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులైతే తమ స్థానాల్లో కూర్చొని తమ విధులను నిర్వర్తిస్తుంటారు. ఆర్.టి.సి. కార్మికులు ఫీల్డ్‌లో చాలా కష్టపడుతూ వుంటారు. నేను మనవి చేసేదేమిటంటే, ఆర్.టి.సి. ఉద్యోగ,కార్మికులను కూడా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో పాటు పరిగణించి వారిని కూడా లెక్కలోకి తీసుకొండి. మూడవ విషయమేమిటంటే, 2009వ సంవత్సరం ఏప్రిల్ మాసం ఒకటవ తేదీ నుంచి సంస్థలో ఖాళీగా వున్నటువంటి 31,000 పోస్టులను భర్తీచేయాలని ప్రభుత్వం ఆర్.టి.సి. సంస్థను ఆదేశించింది. ఎందుకు ఆ పోస్టులను భర్తీ చేయడానికి ప్రయత్నం చేయలేదు? ఇంకో విషయమేమిటంటే, వాళ్లతో 2005వ సంవత్సరం నుంచి సంస్థలో వెట్టిచాకిరి చేయిస్తూ, కనీస వేతనాలను కూడా కాంట్రాక్టు పద్ధతిన పనిచేసే సిబ్బందికి ఇవ్వకుండడమే గాకుండా వారిని రెగ్యులరైజ్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దాని కారణాన వారి పిల్లలను పై చదువులను సైతం చదివించుకోలేని పరిస్థితి వారికి కల్గింది.

మిస్టర్ స్పీకర్: రంగారెడ్డి గారు కూర్చొండి. మినిస్టర్ గారు సమాధానం చెబుతారు.

శ్రీ శత్రుచర్ల విజయ రామారాజు: సార్, గౌరవ సభ్యులు అడిగినట్టుగా, ఖాళీ పోస్టుల భర్తీ విషయంలో సమాధానం లేదు. అయినప్పటికీ, ఇప్పటికి సంస్థలో సుమారు పది వేల ఖాళీ పోస్టులను భర్తీ చేయడం జరిగింది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: పది వేల పోస్టులు సరే గానీ, మిగిలిన ఖాళీల విషయం గురించి చెప్పండి మంత్రిగారు.

శ్రీ శత్రుచర్ల విజయ రామారాజు: అవునండి. త్వరలోనే ఆర్.టి.సి.లో వున్న మిగితా ఖాళీ పోస్టులను కూడా భర్తీచేయడం జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మీరు చెప్పినట్టుగా ఒకేసారి ఖాళీ పోస్టు లనన్నింటిని భర్తీచేశారా ఏమైనా?

(సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు వెస్ట్ బెంగాల్ విషయం వద్దులేండి. నెక్స్ట్ క్వశ్చన్ నెంబర్.44(1383.)

## హైదరాబాదులో అర్చక సంక్షేమ భవన్

ప్రశ్న నెంబర్: 44 (1383)

సర్వశ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు(విశాఖపట్నం సౌత్), డి.సుధీర్ రెడ్డి (లాల్‌బహదూర్ నగర్)– గౌరవనీ యులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) హైదరాబాదు, బర్కత్‌పురాలో అర్చక సంక్షేమ భవన నిర్మాణం కోసం అప్పటి ముఖ్యమంత్రి డా.వై. ఎస్. రాజశేఖరరెడ్డి గారు శంఖుస్థాపన చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) హైదరాబాదు, బర్కత్‌పురాలోని యాదగిరి భవనంలో వున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానానికి చెందిన 500 గజాల భూమిని అర్చక సంక్షేమ భవన నిర్మాణం కోసం కేటా యించిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, అర్చక సంక్షేమ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి టి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ గాదె వెంకట రెడ్డి):**

అ) లేదండి. అయితే, అప్పటి దేవాదాయ శాఖ మంత్రి శ్రీ జె.రత్నాకరరావు గారు 25-2-2009 తేదీన శంఖుస్థాపన చేశారు.

ఆ) అవునండి.

ఇ) అర్చక సంక్షేమ ట్రస్ట్ 2009 సంవత్సరంలో రూ.66.00 లక్షల మొత్తానికి పరిపాలక మంజూరు నిచ్చింది. సవివరమైన ప్రణాళికలను రూపొందించడమయింది. సదరు ప్రణాళికలను ఆమోదం కోసం తమ తదుపరి సమావేశంలో అర్చక సంక్షేమ ట్రస్ట్ సమక్షంలో ఉంచడమవుతుంది.

* * *

మిస్టర్ స్పీకర్: ద్రోణంరాజు శ్రీనివాసరావు గారు,

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు: అధ్యక్షా, అపార అనుభవం కల్గినటువంటి దేవాదాయ శాఖ మంత్రిగా రైన శ్రీ గాదె వెంకటరెడ్డిగారు ఇచ్చినటువంటి సమాధానంలో నిర్థిష్టంగా ఆ భవన నిర్మాణం ఎప్పుడు పూర్తిచేస్తా రని గానీ, దానికి నిధులు ఎంత కేటాయించారనే విషయాల్ని సవివరంగా తెలియజేసినట్లైతే బాగుంటుందని నా

ఉద్దేశం. ఎందుకంటే, ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుండి భాగ్యనగరానికి వచ్చి అర్చకులు ఆర్థిక పరమైనటువంటి ఇబ్బందులతో పెద్ద పెద్ద హోటళ్లల్లో వుండలేనటువంటి పరిస్థితి కారణాన, వారికోసం సంక్షేమ భవనాలను ఏర్పాటు చేసినట్లైతే, అందులో తలదాచుకునేందుకు వీలు వుంటుందనే ఉద్దేశంతో అప్పటి దేవ దాయ శాఖ మంత్రిగారైన శ్రీ జువ్వాడి రత్నాకర్‌రావు గారు అర్చక సంక్షేమ భవనానికి శంఖుస్థాపన చేయడం జరిగింది. ప్రస్తుతం మంత్రి వర్యులు ఆ అర్చక సంక్షేమ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాధనలు, ప్లాన్స్ మరియు పనుల కొరకు నిధులు కేటాయించే విధంగా సత్వరమే చర్యలు తీసుకోవాలని నేను మీద్వారా ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా ఆ పనులను ఎప్పటి లోపల పూర్తిచేస్తారో కూడా సవివ రంగా తెలియజేయవలసిందిగా నేను హృదయపూర్వకంగా వారిని కోరుతున్నాను.

ఇట్లాగే రాష్ట్రంలోని జిల్లా ప్రధాన కేంద్రాల్లో కూడా సంక్షేమ భవనాలను నిర్మించే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం దృష్టిలో వున్నదా? మూడవ విషయమేమిటంటే, నా యొక్క నియోజకవర్గమైన విశాఖపట్టణంలో ఒక హార్ట్ ఆఫ్ సిటీగా ఉండే జగదాంబ సెంటర్‌లోని ఇరవయ్యవ వార్డు నందు దండు బజారు అనే ఒక బజారు వున్నది. ఆ బజారు నందు సింహాచల దేవస్థానానికి చెందిన ప్రహ్లాద కళ్యాణ మండపం వున్నది. దాదాపు ముప్పై సంవత్సరాల క్రితం దాన్ని నిర్మించారు. అక్కడ నివసిస్తున్నటువంటి ప్రజలందరూ ఆ కళ్యాణ మండపాన్ని ఉప యోగించుకుంటున్నారు. ప్రస్తుతం అది శిథిలావస్థలో వున్నది. దాన్ని ఆధునీకరించి, అందులో మూడంతస్థుల భవనాన్ని నిర్మించినట్లైతే, దానివల్ల దేవస్థానానికి ఆదాయం వస్తుందనేది మొదటి విషయం. రెండవ విషయం, ఆ ప్రాంత ప్రజలకు ఎంతో సదుపాయంగా వుంటుందనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదనను చేయడం జరిగింది. అంతేగా కుండా, నా నియోజకవర్గంలో పురాతనమైనటువంటి దేవాలయాలు వున్నాయి. వాటి వల్ల దేవదాయశాఖకు ఏ విధమైనటువంటి ఆదాయం లేదు. తరువాత ఆ దేవాలయాలకు సంబంధించిన భూమి కబ్జాదారుల చేతిలో పడే ప్రమాదం కూడా అక్కడ వుంది. కాబట్టి, అక్కడ కొన్ని నా నిధుల నుంచి గానీ లేదా ఇతరత్రా నిధుల నుంచి గానీ కొన్ని సంక్షేమ, సామాజిక భవనాలను నిర్మించడం జరిగింది. ఇప్పటికీ, వాటిల్లో కొన్ని పూర్తి నిర్మాణం జరుగ నటువంటివి వున్నాయి. వాటి నిర్మాణం పూర్తి అయ్యేందుకుగాను సింహాచల దేవస్థానం నుంచి కొన్ని నిధులను కేటాయించి పూర్తిచేసినట్లైతే, దానికి పరిపూర్ణత ఏర్పాడుతుంది. అందుకు సంబంధించిన ఆదేశాలు కూడా అధి కారులకు జారీ చేయవలసిందిగా నేను గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. అదేగాకుండా అక్కడ పురాతనమైనటువంటి టన్నర్ చౌల్ట్రి అనేది ఒకటి వుంది. ఎందుకంటే, అది కూడా అప్పట్లో కింగ్ జార్జ్ ఆసుప త్రికి వచ్చే పేషంట్ల తాలూకు వచ్చే అటెండెన్స్‌కు అక్కడ వుండేందుకు కావల్సిన నివాసాన్ని ఏర్పాటుచేసేవారు. అందుకు కూడా ఆధునీకరించే పనులకు గాను గౌరవ ముఖ్యమంత్రిగారు ఏర్పాటుచేసిన జిల్లా సమీక్ష సమావే శంలో వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అందుకు వుడా వారి ఆర్థిక సహాయాన్ని కూడా తీసుకుని, వుడా మరియు దేవాదాయశాఖ వారి సహకారంతో పూర్తిచేసినట్లైతే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, ఇది పదిమందికి ఉపయోగపడేటటువంటి అంశం. కావున తమరు దయదలచి ఒక నిమిషం సమయం ఇచ్చిన ట్లైతే..........

ఉ.10.20

అక్కడ ఉన్న చౌల్ట్రీ దాదాపు 100 సంవత్సరాలు చరిత్ర కలిగినటువంటిది. కాబట్టి దానిని కూడా అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ, ఎండోమెంట్సు డిపార్టుమెంటు రెండు కలసి సమన్వయంతో అక్కడ ఆధునీకరించే కార్యక్రమం . అక్కడ వున్న ప్రజలకు కావలసినటువంటి షాపింగ్ కాంప్లెక్స్, ఇతరత్రా భవానాలు,

అవి అన్ని కూడా నిర్మాణం చేస్తే బాగుంటుంది. దాని మీద కూడా సంబంధిత అధికారులతో చర్చించవలసిందిగా గౌరవ దేవాదాయ శాఖ మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ జి.జయపాల్ యాదవ్(కల్వకుర్తి): అధ్యక్షా, అర్చకులు అంటే బ్రాహ్మణులు, బ్రాహ్మణులు ఒక వైపు అందరిలో ఆధ్యాత్మిక, ధార్మిక విధానాలు పెంపొందించడానికి వారు ఎల్లవేళల ప్రయత్నం చేస్తావున్నారు. గౌరవనీయులు రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు బర్కత్‌పురలోని యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి సంబంధించిన 500 గజాలు భూమిలో శంఖుస్థాపన చేయడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు పనులు ఎందుకు ప్రారంభించలేదు? దేవాదాయ శాఖలో బడ్జెట్ వుందా, లేదా? మంత్రిగారు దీనిపైన వివరణ ఇవ్వాలి. ప్రతి జిల్లాలో కూడా దేవాలయాలు ఉన్నాయి. అసిస్టెంటు కమీషనర్, డెప్యూటి కమీషనర్, కమీషనర్ లెవెల్లో వున్నాయి. అర్చకులు జిల్లా కేంద్రాలకు వెళ్లినప్పుడు వారు హోటల్లో, లాడ్జింగ్‌లో వుండడం అది మంచి పద్ధతి కాదు. జిల్లా కేంద్రాలలో అర్చక భవనాలు ఏర్పాటు చేస్తారా?

శ్రీ జి.కిషన్‌రెడ్డి(అంబర్‌పేట): అధ్యక్షా, బర్కత్‌పుర నా నియోజకవర్గంలో వుంటుంది. స్వర్గీయ రాజశేఖరరెడ్డిగారు ఈ భవనానికి శంఖుస్థాపన చేసినప్పుడు నేను కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నాను. డబ్బులు వున్నాయి పనులు ప్రారంభించలేదు. ఆలోచన లేని కారణంగా ఆగిపోయిందా, వేరే కారణంగా ఆగిందా? ల్యాండ్ వుంది, డబ్బులు వున్నాయి, ఎందుకు ఆపేరో నాకు అర్థం కావడంలేదు. దయచేసి దాని పైన దృష్టి కేంద్రికరించి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్డింగ్‌కి సంబంధించినంతవరకు డబ్బుకి ఏమి కొరతలేదు 66 లక్షల రూపాయలు వున్నది. తప్పక ఈ కార్యక్రమం చేపడుతాము. ప్లాన్ డిజైన్ మార్పు చేయాలని వారు కోరినప్పుడు అది పరిశీలనలో ఉన్నది. తప్పకుండా ఒక సంవత్సరం లోపల ఈ బిల్డింగ్ పూర్తి చేస్తామని మాట మీ అందరికి మనవిచేస్తున్నాను. అర్చకుల సంక్షేమమే ప్రభుత్వంయొక్క లక్ష్యం అని మీ అందరికి మనవిచేస్తున్నాను. అర్చకులు, అధికారులు, దేవాలయాలకు సంబంధించి మంచి జరిగినా, చెడు జరిగినా వాళ్ల మీదనే ఆధారపడి వుంటుంది. సుప్రీం కోర్టు నిర్ణయం ప్రకారం వెల్ఫేర్ ట్రస్టు బోర్డు నేను ఈ శాఖ మంత్రిగా వచ్చిన తరువాతనే ఏర్పాటు చేయడం జరిగింది. మాకు రిటైర్డు జిల్లా జడ్జి కావలసి వుండెను. నేను స్వయంగా చీఫ్ జస్టిస్‌గారిని కలిసి తొందరగా రిటైర్డు జిల్లా జడ్జిని పంపించండి అంటే వారు పంపినారు. అందువల్ల కొంచెము ఆలశ్యము అయినది. ఫిబ్రవరి, 11వతేదీ,2010 నాడు మేము జి.ఒ. కూడా జారీ చేయడం జరిగింది. అందువల్ల అర్చకులకు సంబంధించినంతవరకు ప్రభుత్వం వారి సౌకర్యాలు కోసం కట్టుబడి వుందని మీ అందరికి మనవిచేస్తున్నాను. శ్రీనివాసరావు విశాఖపట్టణంలో వున్న కళ్యాణమండపం విషయంలో లేకపోతే వేరే దేవాలయాలకు సంబంధించినంతవరకు సింహచలం దేవస్థానం నుంచి ఏడాప్టు చేసుకొని వాళ్లకి సౌకర్యాలు కల్గచేయాలని చెప్పారు. దాని విషయంలో వివరాలను అన్ని కూడా తెప్పించుకొని తగు చర్యలు తీసుకుంటామని మీ ద్వారా మనవిచేస్తున్నాను. Sir, through you, I am assuring this House that I will complete the said process within a year's time.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
4వ సమావేశం

45

ప్రశ్న నెం. 1395 (45)

సర్వశ్రీ
ఎ. రేవంత్ రెడ్డి,
తుమ్మల నాగేశ్వర రావు,
అంబటి బ్రహ్మణయ్య,
దేవినేని ఉమామహేశ్వర రావు,
కె. నారాయణ రెడ్డి,
జి. జైపాల్ యాదవ్,
ఎం.ఎల్.ఏలు.,

ఓడ రేవులకు భూసేకరణ

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

1) ఎ) రాష్ట్రంలో పి.పి.పి. వ్యవస్థ క్రింద రూపొందిస్తున్న సముద్ర ఓడరేవులు ఎన్ని ;

2 బి) ఒక్కొక్క దాని విషయంలో ఇప్పటి వరకు సేకరించిన భూ విస్తీర్ణం ఎంత ;

3 సి) ఇప్పటి వరకు ప్రతి ఓడరేవులో ఎంత మేరకు పని పూర్తయింది ;

4 డి) వాటిని పూర్తిచేయడానికి ప్రభుత్వం నిర్ణయించిన కాలపరిమితి ఎంత ;

5 ఇ) పని మందకొడిగా అమలు జరుగుతున్న, లక్ష్యం మేరకు పని అమలు జరగని సందర్భంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి ;

6 ఎఫ్) ఈ ప్రయోజనం కోసం రైతుల నుండి సేకరించిన భూ విస్తీర్ణం ఎంత, ఈ ప్రక్రియలో ప్రభావానికి గురవుతున్న చిన్న తరహా రైతులు ఎంత మంది?

- 2 -

## సమాధానం

శ్రీ. ముఖ్యమంత్రిగారి తరఫున మౌలిక వసతులు, ఓడరేవులు, సాంకేతిక విద్యాశాఖా మంత్రి (శ్రీ మోపిదేవి వెంకట రమణారావు):

(ఎ) పిపిపి మోడల్ క్రింద రాష్ట్రంలో ఈ క్రింది సముద్ర ఓడరేవులను అభివృద్ధి చేయడం జరుగుతున్నది.

1) కాకినాడ డీప్ వాటర్ ఓడరేవు.

2) కృష్ణపట్నం ఓడరేవు.

3) గంగవరం ఓడరేవు.

4) మచిలీపట్నం ఓడరేవు.

5) ఓడరేవు & నిజాంపట్నం ఓడరేవులు (వానపిక్ ప్రాజెక్టు)

(బి) ఒక్కొక్క ఓడరేవుకు సంబంధించి భూమిని సేకరించి, డెవలపర్‌కు లీజుకు ఇచ్చిన భూ విస్తీర్ణం ఈ క్రింది విధంగా వుంది.

| ఓడరేవు పేరు | భూ విస్తీర్ణం ( ఎకరాలలో) |
|---|---|
| 1. కృష్ణపట్నం ఓడరేవు | 2266.00 ఎకరాలు |
| 2. గంగవరం ఓడరేవు | 2852.00 ఎకరాలు |
| 3. మచిలీపట్నం ఓడరేవు | 413.00 ఎకరాలు |
| 4. ఓడరేవు, నిజాంపట్నం ఓడరేవులు & పారిశ్రామిక కారిడార్ | --------- |
| 5. కాకినాడ డీప్‌వాటర్ ఓడరేవు | 206.00 ఎకరాలు |

(సి) (I) పైన తెలిపిన 5 ఓడరేవులకు గాను ఈ క్రింది ఓడరేవులలో పనులు పూర్తయ్యాయి. వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

1) కాకినాడ డీప్ వాటర్ ఓడరేవు.

2) కృష్ణపట్నం ఓడరేవు.

3) గంగవరం ఓడరేవు.

-3-

II. ఈ క్రింది ఓడరేవులలో భౌతిక పనులను ఇంకా ప్రారంభించవలసి వుంది.

1) మచిలీపట్నం ఓడరేవు.
2) ఓడరేవు, నిజాంపట్నం ఓడరేవులు ( వాన్‌పిక్ ప్రాజెక్టు).

డి) రాయితీ ఒప్పందం కుదుర్చుకున్న తేదీ నుండి ఓడరేవు నిర్మాణాన్ని పూర్తి చేయడం కోసం సాధారణంగా 36 నెలలకు అనుమతించడమవుతుంది.

ఇ) మచిలిపట్నంకు సంబంధించి 21-4-2008 తేదీన రాయితీ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికి డెవలపర్ పనులను ప్రారంభించగలగ లేకపోయారు. ఈ ప్రాజెక్టును మెసర్స్ మైటాస్ ఇన్‌ఫ్రా లెడ్ కన్‌సార్టియంకు అప్పగించడమయింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆ ప్రాజెక్టును కొనసాగించడానికి అశక్తతను తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించడం జరుగుతున్నది.

ఎఫ్)

ఎ) మచిలిపట్నం ఓడరేవు : రైతుల నుండి ఎటువంటి భూమిని సేకరించలేదు.

బి) గంగవరం ఓడరేవు : 153.77 ఎకరాల విస్తీర్ణం గల భూమిని సేకరించడమయింది. ఇందువల్ల దాదాపు 485 మంది చిన్నతరహా రైతులు ప్రభావానికి గురయ్యారు.

సి) కృష్ణపట్నం ఓడరేవు : 911 ఎకరాలు విస్తీర్ణం గల పట్టా భూమిని సేకరించడమయింది. ఇందువల్ల 715 మంది చిన్నతరహా రైతులు ప్రభావానికి గురయ్యారు.

( పై సమాధానం గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి ఆమోదం పొందింది.)

ఐ& ఐ ( ఓడరేవులు -I)శాఖ, యు.ఓ.నోటునెం. 144/పి.I (1)/2010-2, తేది : 19-02-2010.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు(ఖమ్మం): అధ్యక్షా, ఈ 5 ఓడ రేవుల్లో కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం, ఒర్జినల్ అగ్రిమెంటులో వున్నటువంటి కండిషన్సుని మార్పు చేసేటటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకుంది. గత టర్మ్‌లో మినిమమ్ గ్యారంటీ అనే క్లాజ్ కూడా ఎత్తివేసి ఆయా సంస్థలకు లాభం జరిగేటట్లుగా ప్రభుత్వానికి నష్టం వచ్చేటటువంటి రీతిలో అగ్రిమెంటులో మార్చిన మాట వాస్తవమేనా? ఈయొక్క వైబులిటీ లేనటువంటి చిన్న ఓడరేవులుగా నిర్మితమైనటువంటి నిజాంపట్నం, మచిలీపట్నాలకు అగ్రిమెంటు టైమ్ అయిపోయినా పనులు మొదలు పెట్టకపోవడం, అవసరానికి మించి నిజాంపట్నం ఓడరేవుకి 29 వేల ఎకరాలకు అగ్రిమెంటు అయిన మాట వాస్తవమా? కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం, వైబులిటీ వున్న ఓడ రేవులకు వందల ఎకరాలతోటి అగ్రిమెంటు అయితే, వైబులిటీ తక్కువ వున్నటువంటి చిన్న ఓడరేవులు అయినటువంటి మచిలీపట్నం, నిజాంపట్నాలకు వేల ఎకరాలు దారాదత్తం చేసే దానికి అగ్రిమెంట్లు అయిన మాట వాస్తవమా? వీటిని ఇన్‌టైమ్‌లో ప్రారంభించకుండా పనులు పూర్తి చేయినటువంటి సంస్థల మీద తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి?

శ్రీ అంబటి బ్రాహ్మణయ్య(అవనిగడ్డ): అధ్యక్షా,మచిలీపట్నం పోర్టు చాలా ప్రాచీనమైనది, ప్రాముఖ్యత కల్గినటువంటి పోర్టు, ఫ్రెంచి, డచ్ వారి కాలం నుంచి కూడా అక్కడ ఎగుమతులు, దిగుమతులు జరిగినాయి. కాలానుగుణంగా పోర్టు ప్రాముఖ్యత తగ్గి అక్కడ కార్యక్రమాలు అన్ని కూడా నిల్చిపోయినాయి. అక్కడ పోర్టు అవసరమన్న ఆలోచనతో రాజకీయ పార్టీలకు అతీతంగా 100 రోజులు రిలేనిరాహారదీక్ష చేశారు. 9 రోజులు అమరణనిరాహారదీక్ష చేశారు. స్వర్గీయ రాజశేఖరరెడ్డిగారు ఆ విషయాలు గమనించి కృష్ణా జిల్లాలో వున్నటువంటి ప్రజానీకం మనోభావాలు దెబ్బతినకుండా ఆయన మచిలీపట్నం పోర్టుకి 23.4.2008 నాడు శంఖుస్థాపన చేశారు.

ఉ.10.30

అధ్యక్షా, సోనియా గాంధీ గారు 2004వ సంవత్సరంలో వచ్చినప్పుడు మచిలీపట్నం పోర్ట్ గిలకలదిండిలో నిర్మాణం జరుగుతుందని హామి ఇచ్చారు. అదేవిధంగా 2009వ సంవత్సరం ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ గారు కూడా హామి ఇచ్చారు. కానీ ఇంతవరకు స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు శంఖుస్థాపన చేసినటువంటి మచిలీపట్నం పోర్ట్ ప్రారంభం కాలేదు. మంత్రివర్యులు గారు కూడా మచిలీపట్నం పోర్ట్‌కు వచ్చినప్పుడు ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామని చెప్పారు. ఇంత వరకు పూర్తి కాలేదు ఈ యొక్క పోర్ట్ చాలా ప్రాముఖ్యత గలిగిన పోర్ట్. కాబట్టి మంత్రి వర్యులు వెంటనే చర్యలు తీసుకుంటారని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు): అధ్యక్షా, నేను మంత్రి గారిని స్పెసిఫిక్‌గా అడగడం జరిగింది. ఇప్పటివరకు ఒక్కొక్క ప్రాజెక్ట్‌లో సేకరించిన భూమి విస్తీర్ణం ఎంత అంటే మాకు సంబంధించి నిజాంపట్నం ఓడరేవుకు సంబంధించిన వివరాలు దీనిలో ఎందుకు లేవనేది స్పష్టం చేయవల్సిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే మనందరికీ తెలిసిందే అక్కడ భూసేకరణ చేయడం అలాగే ఈ సభలోనే మనం సర్‌ప్లెస్ ల్యాండ్ ఏదైతే వుందో దానిని ఇండస్ట్రీస్‌కు కేటాయించడానికి ఒక అమెండ్‌మెంట్ తీసుకొని వచ్చి కేటాయింపులు చేయడం జరిగింది. కాబట్టి దీనికి సంబంధించిన వివరాలు ఎందుకు లేవనేది స్పష్టం చేయాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా కృష్ణపట్నం ఓడరేవుకు కానివ్వండీ, గంగవరం ఓడరేవుకు కానివ్వండీ ఈ

ఓడరేవుల అన్నింటికీ మనం వేల ఎకరాలు కేటాయిస్తున్నాము. కేటాయించిన వేల ఎకరాలలో ఎంత భూమిని వినియోగంలోకి తీసుకొని వచ్చారు, ఏ ఇండస్ట్రీస్ అక్కడికి వచ్చాయి, ఏ ఇండస్ట్రీస్ కోసం మనం ఎంత భూమి కేటాయించామనేది స్పష్టంగా చెప్పాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా నిజాంపట్నం ఓడరేవుకు గతంలో ఈ ప్రభుత్వం జెకస్‌లోవేకియా ప్రభుత్వముతో ఒప్పందం చేసుకున్నది. స్కోడా కంపెనీ వస్తుందని_ఒక ఒప్పందం చేసుకున్నారు. 10 వేల కోట్ల రూపాయలతో అక్కడ ఒక పెద్ద కారిడార్ అభివృద్ధి అవుతుందని అగ్రిమెంట్ చేసుకొని సంతకాలు చేసుకున్న తర్వాత అది ఎటుపోయిందో కూడా తెలియదు. మళ్లీ ఈవాళ రాన్‌పిక్_పేరుతో నిజాంపట్నం గాని, ఓడరేవును గాని అభివృద్ధి చేయడానికి ఎప్పుడు మీరు ఒప్పందం కుదుర్చుకున్నారు, ఎప్పటిలోగా పూర్తి చేయవల్సిన అవసరం వుంది, ఎప్పటిలోగా పూర్తి చేస్తారనేది స్పష్టం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

శ్రీ ఎం. వెంకటరమణా రావు(న్యాయశాఖమంత్రి): అధ్యక్షా, తుమ్మల నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ ఏ ఏ ఓడరేవులకు ముందు కుదుర్చుకున్న అగ్రిమెంట్‌లకు తర్వాత వాటి నుంచి మార్పులు చేసిన పోర్ట్‌లు ఏవేవున్నాయని వారు అడిగారు. ప్రభుత్వం మొదట్లో ప్రైవేటు మేనేజ్‌మెంట్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలలో ఒక కాకినాడ డీప్‌వాటర్ ఓడరేవుకు సంబంధించినంత వరకు ముందు అనుకున్న నిర్ణయానికి అనుగుణంగా తర్వాత అగ్రిమెంట్‌లో కొన్ని మార్పులు చేయడం జరిగింది. దానికి కారణం మేము చేసినటువంటి అగ్రిమెంట్‌లో కూడా గతంలో కుదుర్చుకున్న 30 సంవత్సరాల లీజ్ పీరియడ్ కంటే అదనంగా 20 సంవత్సరాలు లీజ్ పీరియడ్ పెంచడం జరిగింది. లీజ్ పీరియడ్ 10 సంవత్సరాలకు ఒకసారి మరియు ఓడరేవు పనితీరు బాగుంటే మరల 10 సంవత్సరాలు లీజ్ పీరియడ్ పెంచడం జరిగింది. మినిమమ్ గార్యంటీ క్రింద తీసుకున్న దాంట్లో మినిమమ్ గార్యంటీ కాకినాడ డీప్‌వాటర్ ఓడరేవుకు సంబంధించినంత వరకు రద్దు చేసి ఆ పోర్ట్‌లో ప్రభుత్వం నుంచే 22 శాతం షేర్ హోల్డర్ క్రింద జాయిన్_కావడం_ జరిగింది. కారణమేమిటంటే ఆ ప్రాంతంలో ఆ పోర్ట్ యొక్క పనితీరు మంచిగా వుండటంతో ఆ పోర్ట్ రోజు రోజుకు అభివృద్ధి చెందే స్థాయిలోకి రావడంతో లీజ్ పర్‌పస్ కన్న కూడా కాకినాడ డీప్‌వాటర్ పోర్ట్‌కు సంబంధించిన మేనేజ్‌మెంట్ వారు దాదాపుగా రూ. 400 కోట్లు ఇన్వెస్ట్ చేసి అదనపు బర్త్‌లు పెట్టి కార్గోయాడిల్ విధానం కానివ్వండీ, ఒక యాక్టివిటిని కానివ్వండీ ఎక్కువ పెంచాలనే లక్ష్యంతో పని చేయడంతోటి ఆ లీజ్‌ను రద్దు చేసుకొని 22 శాతం షేర్ హోల్డర్‌గా దానిలో చేర్చడం జరిగింది. గౌరవ సభ్యులు అంబటి బ్రహ్మణయ్య గారు మాట్లాడుతూ మచిలీపట్నం పోర్ట్‌కుసంబంధించి దానికి వున్న చారిత్రాత్మక విధివిధానాల__గురించి తెలియజేయడం జరిగింది. కృష్ణా జిల్లాకు సంబంధించి మచిలీపట్నంలో ఆ పోర్ట్‌ను ఏర్పాటు చేయాలనే కాంక్ష బ్రీటిష్ కాలం నుంచి ఆ ప్రాంతంలో కొంత ఎగుమతులు, దిగుమతులు జరిగిన మాట వాస్తవం. కాని, కాలానుగుణంగా వచ్చిన మార్పుల వలన కానివ్వండీ, పరిస్థితుల వల్ల కానివ్వండీ ఆ ప్రాంతంలో ఆ విషయం తెరమరుగు అయిపోయింది. ఈ మచిలీపట్నంలో ఒక పోర్ట్ నిర్మాణం చేపట్టాలనే ఆశయం ఆ ప్రజలలో బలంగా వున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని గౌరవ దివంగత నేత డా. వైఎస్. రాజశేఖర రెడ్డి గారు దాని మీద ఒక సమగ్రమైనటువంటి నిర్ణయం తీసుకొని టెండర్ బేసిస్ మీద call for చేసినప్పుడు మెసర్స్ మైటాస్ ఇన్‌ఫ్రా లెడ్ కన్‌సార్టియం వారు దాన్ని చేజిక్కించుకోవటం జరిగింది. కాని రాష్ట్రంలో గతంలో జరిగిన పరిస్థితుల వలన కానివ్వండీ, మైటాస్ సంస్థకు అలాగే సత్యం సాఫ్ట్‌వేర్ సంస్థకు చెందినటువంటి అండర్ సిస్టర్‌కన్‌సర్న్‌తో కన్సల్ట్ అవటంతో, సత్యం సాఫ్ట్‌వేర్ సంస్థ యొక్క మనుగడ, ఆర్థికపరమైన స్థితిగతులు అలాగే మైటాస్ సంస్థ యొక్క ఆర్థికపరమైన స్థితిగతుల వలన వాళ్లు మేము చేయలేమని చెప్పి వెనకకు వెళ్లడం జరిగింది. గౌరవ దివంగత నేత డా. వైఎస్. రాజశేఖర_రెడ్డి గారు ఎంతో దృఢమైనటువంటి సంకల్పంతోటి కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఆ పోర్ట్

ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో శంఖుస్థాపన చేసిన మాట కూడా వాస్తవమే. దానికి సంబంధించినటువంటి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కాని, జియోగ్రాఫికల్ సర్వేలు అంత కూడా దాదాపుగా పూర్తి అయి ఫైనల్ స్టేజ్‌కు వచ్చిన పరిస్థితులలో అనుకోకుండా మైటాస్ సంస్థ యొక్క ఆర్థికపరమైన స్థితిగతులు దెబ్బతినడముతో ఆ ప్రపోజల్ నుంచి వారు విరమించుకోవడం జరిగింది. తదనంతరం అది టెండర్ బేసిస్ మీద వచ్చిన పోర్ట్ అవటముతో దానిని న్యాయబద్ధమైనటువంటి అంశాలన్నింటిని కూడా పరిష్కారం చేసుకొని వేరే aspect లో ఫైనలైజ్ చేయడం కోసం ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాము. సాధ్యమైనంత తర్వలో ఆ మచిలీపట్నం పోర్ట్‌కు సంబంధించి అక్కడ పోర్ట్‌ను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వుంది. కాబట్టి తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. అలాగే గౌరవ సభ్యులు నరేంద్రకుమార్ గారు మాట్లాడుతూ వానపిక్ ఓడరేవు, నిజాంపట్నం పోర్ట్ కారిడార్‌కు సంబంధించినంత వరకు భూమి విషయం కానివ్వండీ ఇతరత్రా విషయాలను గురించి మాట్లాడడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన విషయాల ప్రకారం పోర్ట్‌కు సంబంధించి ఎంతెంత భూమిని hand over చేశారని అడగడం జరిగింది. ఓడరేవుకు మరియు నిజాంపట్నం పోర్ట్‌కు సంబంధించినంత వరకు ఆనాటి ప్రభుత్వం గతంలో 2,000 ఎకరాలు పోర్ట్‌ను అభివృద్ధి చేయడానికి ఇవ్వాలని చెప్పి నిర్ణయం చేయడం, దానికి సబంధించిన చర్చ ఈ సభలో కొంతవరకు రావడం జరిగింది. కాని, ఆ land acquisition ప్రాసెస్‌లో వుండడం వలన, కొన్ని ప్రాంతాలలో కొంత డి అండ్ డి ప్రొసీజర్‌లో వుండడం అలాగే ఏ భూమినైతే పోర్ట్ నిర్మాణానికి సంబంధించి hand over చేస్తామని ప్రభుత్వం నిర్ణయించిందో ఆ భూమికి సంబంధించిన కొంతమంది రైతులు కోర్టుకు వెళ్లడంతో ఆ ప్రకియ మొత్తం దాదాపుగా వివిధ దశలలో వుంది. కాబట్టి పోర్ట్ నిర్మాణానికి సంబంధించినంత వరకు ఈ రోజు వరకు ఓడరేవు నిర్మాణం, వానపిక్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక ఎకరం భూమిని కూడా పోర్ట్ నిర్మాణానికి కేటాయించలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే ప్రభుత్వము పోర్ట్‌ల అభివృద్ధి గురించి కేటాయించిన భూములలో ఏ మేరకు ఏ ప్రాంతంలో ఏ ఇండస్ట్రీస్ వచ్చాయని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. వారికి వున్నటువంటి భూమి అప్పజెప్పిన విధానం బట్టి ఆ ప్రాంతంలో వారు ప్లాన్ చేసుకున్నటువంటి ఏ ఏ ఇండస్ట్రీస్ తీసుకొని రావాలి, ఎక్కడెక్కడ ఏమి చేయాలని చెప్పి వారికి వున్నటువంటి ఫైనాన్షియల్ స్టేటస్, ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను బట్టి వివిధ దశలలో అన్ని ప్రాంతాలలో కూడా ఆ విధమైన అభివృద్ధి దిశగా ఈ ప్రాంతములో ఈ రాష్ట్రం పోర్ట్‌ల నిర్మాణమునకు సంబంధించి ముందంజలో వుందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః అధ్యక్షా, గత రెండు సభలలోను మీరు కూడా సభ్యులుగా వున్నారు. కాకినాడ పోర్ట్ మీద చాలా సవివరంగా ఆనాడు ప్రభుత్వం మీద దుమ్మెత్తిపోసినటువంటి పెద్దలు మీరు. ఇదే కాకినాడ పోర్ట్‌ను దారాదత్తం చేశారు. ముప్పై సంవత్సరాల లీజ్ అవసరం లేదు. కాబట్టి దీనిలో అవకతవకలు జరిగాయని చెప్పిన పెద్ద మనుషులు, అదే అగ్రిమెంట్‌ను మీరు అమలు చేయకుండా ఇంకో ఇరవై సంవత్సరాల లీజ్ కాలాన్ని పెంచామని, అందులో వున్న క్లాజ్‌ను కూడా మార్చామని చెప్పారు. అది ఏ అవకతవకల కోసం? నిర్ణయాలను మార్చుకోవడంలో ప్రధాన మైనటువంటి బాధ్యత ఏమిటి? మిగిలిన రెండు పోర్ట్‌లకు కూడా అగ్రిమెంట్ ఎన్ని ఎకరాలకు అయ్యారు? ఒకసారి ప్రభుత్వం అగ్రిమెంట్ అయితే ఆ భూములను ఎప్పుడైనా ప్రభుత్వం వారికి ఇవ్వాల్సిన అవసరం వుందా, లేదా? ఒక్కొక్క పోర్ట్‌కు ఇరవైతొమ్మిది వేల ఎకరాలంటే అది ఈ ప్రభుత్వం ఏ ఉద్దేశంతో ఆ యొక్క సంస్థలకు దారాదత్తం చేయడానికి నిర్ణయించిందో మంత్రిగారు సవివరంగా తెలియజేయవలసిందిగా నేను మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. కన్నబాబు(కాకినాడ రూరల్): అధ్యక్షా, కాకినాడ డీప్ వాటర్ పోర్ట్ గురించి ఈ రోజు ప్రభుత్వం చాలా ఘనంగా చెప్పింది. కానీ ఈ పోర్ట్ కోసం కాకినాడలో వున్న ప్రభుత్వ పోర్ట్ యాంకరేజ్ పోర్ట్‌ను చతికిలపెట్టి వరకు మూసివేసే స్థితికి తెచ్చారు. ఆ విధంగా ఈ డీప్ వాటర్ పోర్ట్‌ని ఇచ్చినా కూడా యాంకరేజ్ పోర్ట్‌ను గానీ అక్కడున్న కార్మికులను గానీ మేము కాపాడతామనే ప్రభుత్వం హామీని ఇచ్చి, జి.వో. ఇచ్చికూడా ఈనాడు దాన్ని తుంగలో త్రొక్కి కనీసం కొనసాగింపు కూడా చేయలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే చేజేతులా కాకినాడలో వున్న యాంకరేజ్ పోర్ట్‌ను మూయించే పరిస్థితికి ప్రభుత్వమే కారణమవుతుంది.

ఉ. 10.40

దయచేసి ఈ యాంకరేజి పోర్టును కాపాడటానికి ఏ జీవోలు ఇచ్చారో వాటిని అమలు చేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకట రమణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు తుమ్మల నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ ఏ ఉద్దేశ్యంతో ఈ అగ్రిమెంటును మార్చేరు అని అడుగుతూ, దానికి సంబంధించిన భూసేకరణ గురించి మాట్లాడేరు. ఈ అగ్రిమెంటు మార్చడంలో ప్రభుత్వానికి ఏ విధమైన ఆలోచనలు గాని, ఉద్దేశ్యాలు గాని లేవు. గత 5 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఉన్న వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతంలో అవసరమైన చోట్ల పోర్టు నిర్మాణం చేపట్టాలని, పిపిఎ మోడ్‌లో నిర్మాణం చేపట్టాలంటే తప్పనిసరిగా కొన్ని రాయితీలను సంబంధిత యాజమాన్యానికి కల్పించాలనే లక్ష్యంతో గత 5 సంవత్సరాలలో ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవడం, ఆ తీసుకున్న నిర్ణయంలో భాగంగానే అప్పటివరకూ తీసుకున్న 30 సంవత్సరాల లీజు పీరియడ్ కంటే కొంచెం అదనం పీరియడ్ పెంచితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో 10 సంవత్సరాలు, 10 సంవత్సరాలు ఫేజ్డ్ మేనర్‌లో ఎక్స్‌టెండ్ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిలో వేరే ఆలోచన ఏమీ లేదు. ప్రభుత్వానికి వచ్చిన లీజ్ కంటే కూడా ప్రైవేట్ మేనేజ్‌మెంటు వాళ్లు ఎక్కువ ఇన్వెస్టుమెంటును పెట్టి పోర్టును అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రయాణం చేస్తున్నపుడు వచ్చే ప్రాఫిట్స్‌కు అనుగుణంగా ప్రభుత్వం కూడా పోర్టులో జాయిన్ అయితే ప్రభుత్వానికి కూడా తప్పనిసరిగా రెవిన్యూ వచ్చే అవకాశం ఉందన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది గాని వేరే ఆలోచన లేదు అధ్యక్షా.

అలాగే గౌరవ సభ్యులు కన్నబాబు గారు మాట్లాడుతూ, కాకినాడ డీప్ వాటర్ పోర్టు ఎస్టాబ్లిష్ చేసేటప్పుడు యాంకరేజ్ పోర్టు మనుగడే ప్రశ్నార్ధకం తయారైందని అన్నారు. ఈ రాష్ట్రంలోనే మొట్ట మొదటగా ప్రారంభించినది యాంకరేజి పోర్టు అధ్యక్షా. వేలాది మంది కార్మికులు దీని మీద జీవిస్తున్న పరిస్థితి. కాని కాలానుగుణంగా వస్తున్న మార్పుల కనుగుణంగా, యాంత్రిక పరంగా వస్తున్న మార్పుల కనుగుణంగా ప్రభుత్వాలు కొన్ని నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. ఏ నిర్ణయం తీసుకున్నప్పటికీ కాకినాడలోని యాంకరేజి పోర్టుకు ఏ విధమైన ఇబ్బంది రాదని, మనుగడ ప్రశ్నార్ధకం కాదని మనవి చేస్తున్నాను.

ప్రశ్న నెం.46(1497) మరియు
ప్రశ్న నెం.47(1409)

MR. SPEAKER: Question No. 46(1497) is postponed at the request of the Member. Question No. 47(1409) is postponed at the request of the Member.

## వి.టి.పి.ఎస్. 7వ దశలో విద్యుత్ ప్లాంటు

ప్రశ్న నెం.48(1463)

Sri Gali Muddukrishnama Naidu , Devineni Uma Maheswara Rao, Errabelli Dayakar Rao (Palakurthi), R. Prakash Reddy (Narsampet), D.Narendra Kumar - Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that APGENCO has started 500 MW Power Plant at V.T.P.S. Phase-VII and Bhoopalpalli 500 MW Projects four years back;
b) If so, the details of civil and mechanical contractors and the quantum of work given to them;
c) The reasons for delay in commissioning the projects; and
d) If so, the reasons for failure of V.T.P.S. Phase-VII?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION(SRI PONNALA LAKSHMAIAH) (DEPUTIZING THE CHIEF MINISTER DR. K.ROSHAIAH ):

a) Yes Sir.
b) <u>VTPS Stage IV (500 MW):</u>

1. Supply and erection of Boiler Turbine and Generator package: M/s. BHEL.
2. Supply and erection balance of plant such as Chimney, Cooling Tower, Coal and Ash handling plant, cooling water pump house, switchyard, the related civil works package; M/s. BGR Energy Systems Limited, Chennai.

<u>Bhoopalapalli Thermal Power Project (500 Mega Watts):</u>

1) Supply and erection of Boiler Turbine and Generator package: M/s. BHEL.
2) Supply and erection balance of plant such as Chimney, Cooling Tower, Coal and Ash handling plant, cooling water pump house, switchyard, the related civil works package; M/s. BGR Energy Systems Limited, Chennai.
3) Laying of 62 KM water pipeline from Kalteshwaram to the Chelpur project site: M/s. Megha Engineering & Infrastructure Ltd., Hyderabad and M/s. Taher Ali Industries Projects (P) Ltd., Hyderabad.
4) Construction of intake pump house including equipment: M/s. Kiloskar Brothers.

c) VTPS Stage-IV (500 Mega Watts) was delayed due to delay in supplies, failure of key equipment like Generator Transformer, Interconnecting Transformer etc., and technical problems arisen during testing and commissioning.

Commissioning of Bhoopalapalli Thermal Power Project (500 Mega Watts) is delayed due to delay in supplies, delay in getting Environment Clearance from Minister of Environment & Forests, Government of India, and delay in the construction of intake pump house.

d) Does not arise.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 3 పవర్ ప్రాజెక్టులున్నాయి. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, భూపాల్‌పల్లి 500 మెగావాట్లు, కొత్తగూడెం 500 ఎండబ్ల్యు. ఈ 3 ప్రాజెక్టులని బి.జి.రఘుపతి ఎనర్జీ అనే సంస్థకి ఒక అర్హత లేని సంస్థకి కట్టబెట్టడం వల్ల ఈ రాష్ట్రంలో విద్యుదుత్పత్తికి చాలా ఇబ్బంది రావడమే కాకుండా 7 గంటల కరెంటు కూడా ఇవ్వలేని పరిస్థితి ఈనాడుంది అధ్యక్షా. వీళ్లు చేసిన అవకతవకల వల్ల, లోపాల వల్ల ఈ పరిస్థితి వచ్చింది. మంత్రి గారు కూడా తమ సమాధానంలో చాలా స్పష్టంగా ఒప్పుకున్నారు. " సరఫరాలలో జాప్యం, జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ ఇంటర్‌కనక్టింగ్ ట్రాన్స్‌ఫార్మర్ వంటి ముఖ్యమైన పరికరాల వైఫల్యం, టెస్టింగు, పనిచేయనారంభించు సమయంలో ఉత్పన్నమైన సాంకేతిక సమస్యల కారణంగా విటిపిఎస్ - IV వ (500 మెగావాట్లు) దశలో జాప్యం జరిగింది " అని. ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. లిక్విడేటెడ్ డ్యామేజెస్ కింద డబ్బులు కలెక్టు చేయలేదు. టాటా, ఎల్ అండ్ టి వంటి సంస్థలతో విజయవాడ పవర్ స్టేషనుకు చాలా చరిత్ర వుంది అధ్యక్షా. నా నియోజకవర్గం ఇబ్రహీంపట్నంలో 1260 మెగావాట్లు – విజయవాడ థర్మల్ పవర్ స్టేషనులో ఒక ఉద్యోగి గాని, కాంట్రాక్టరు గాని దేశంలోనే చాలా గొప్పగా ఫీల్ అవుతారు. అటువంటి సంస్థలో 500 మెగావాట్లు ఈవేళ బిజిఆర్ అనే సంస్థకు ఇచ్చారు. గ్యాస్ టర్బయిన్సులో, స్టీమ్ టర్బయిన్స్‌లో పని చేస్తే చాలనే ఒక క్లాజు పెట్టి, ఆ క్లాజు ద్వారా 500 మెగావాట్లు కొరకు ఆగస్టు, 2005లో పని ప్రారంభించారు. మొన్న జనవరిలో కేవలం 3 రోజుల్లో 500 మెగావాట్లు చూపించి, ఈవేళ కమర్షియల్ ఆపరేషన్ వచ్చిందని చెప్పారు అధ్యక్షా. వాస్తవానికి 400 మెగావాట్లు కూడా రావడం లేదు. ఎంత దుర్మార్గం అంటే – మూడు ప్రాంతాల్లో పవర్ ప్రాజెక్టులుంటే విజయవాడలో వాస్తవానికి ఏప్రిల్ 2008 నాటికి రావాలి. దానిని 2010 జనవరిలో కమర్షియల్ ఆపరేషన్ అని చూపేరు తప్ప, ఈ రోజు కూడా 500 మెగావాట్లు రాలేదు. భూపాల్‌పల్లిలో ఏప్రిల్ 2009 నాటికి కావాలి. ఇంతవరకూ కాలేదు. అదే విధంగా కొత్తగూడెం 2010 ఫిబ్రవరికి కావాలి. అది కూడా కాలేదు. నేను మంత్రి గారిని అడుగుతున్నాను. మీరు కూడా వరంగల్ నుంచి వచ్చారు. మీరు ఒక్కసారైనా కొత్తగూడెం వెళ్లారా, ఒక్కసారైనా భూపాల్‌పల్లి వెళ్లారా? మంత్రిగారిని సమాధానం చెప్పాల్సిందిగా డిమాండు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : త్వరగా కంప్లీట్ చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, త్వరగా కంప్లీట్ చేయడానికి రివైజ్డ్ యాక్షన్ ప్రోగ్రామ్ అప్రూవ్ చేశాము. ఇప్పటికే విజయవాడ యూనిట్ 28వ తేదీన సింక్రొనైజ్ చేసేసి, కమర్షియల్ ఆపరేషన్ ప్రారంభించిన సంగతి వారే చెప్పారు.

ప్రశ్నలకు సమాధానాలు చెప్పవచ్చు. కాని పూరికే ఆరోపణలు చేస్తే మంచిది కాదు. నేను ఈ చట్ట సభకి వరంగల్ నించి వచ్చి, ఒక్కసారైనా థర్మల్ పవర్ స్టేషనుకు వెళ్లలేదు అంటే దానికి సమాధానం చెబితే ఆ ఆరోపణని ఉపసంహరించుకోవాలి. అది మంచి పద్ధతి కాదు. ఇప్పటికే నేను రెండుసార్లు అక్కడికి వెళ్లాను. రెవ్యూ చేశాను. దాని తర్వాత సెకండ్ ఫేజ్ గురించి కూడా కృషి చేశామని చెబుతున్నాను.

సరే. ఈ బిజిఆర్ అనే సంస్థ కొత్తగా ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం వచ్చేక ఏదో చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది వాస్తవం కాదు. నెంబర్ వన్. This is a competitive bidding as far as BOP works are concerned. In this particular case, there are three Agencies which have competed for this. They are M/s. BGR Energy Systems Limited, Tata Projects Limited and Reliance Energy Limited. వీటిల్లో రూ.77 కోట్ల 60 లక్షలకు తక్కువగా, అంటే, టాటా ప్రాజెక్టు కంటే అంటే రూ.77 కోట్లు; రిలయెన్సు ఎనర్జీ రూ.144 కోట్లు కంటే తక్కువగా కోట్ చేసిన సంస్థ. ఇది నియమనిబంధనలకు అనుగుణంగా, టెండరు క్వాలిఫికేషన్సుకు అనుగుణంగా, ఇంత పెద్ద కంపెనీలతో పోటీ పడింది. ఇది మాత్రం చిన్న కంపెనీ కాదని గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే ఈ విషయంలో ఈ రాష్ట్ర చరిత్రలో గాని, దేశ చరిత్రలో గాని సమయానికి అనుకూలంగా పూర్తి చేసిన దాఖలాలు చాలా తక్కువ వున్నాయి. బిహెచ్ఇఎల్ 146 ప్రాజెక్టులు టేకప్ చేస్తే, ఏ ఒక్క ప్రాజెక్టునూ కూడా మొదట తాను ఒప్పుకున్న సమయానికి పూర్తి చేయలేదన్నది ఒక అంశం. ఎన్‌టిపిసిలో దాదాపు 40 పైచిలుకు వుంటే వాటిల్లో కేవలం ఒకే ఒక్క సందర్భంలో అగ్రిమెంటుకు అనుకూలంగా చేసిన మాట కూడా వాస్తవం అని మనవి చేస్తున్నాను. అంతమాత్రం చేత ఈ బిజిఆర్‌కు మద్దతు ఇచ్చినట్టు, సపోర్టు చేసినట్టూ కాదు. ఇది దేశ వ్యాప్తంగా వున్నది. The Conference of Power Ministers during 2009 దేశంలో ఉన్న అన్ని పవర్ ప్రాజెక్టుల గురించి 7వ, 8వ, 9వ, 11వ ప్రణాళికల గురించి కూడా ప్రస్తావించారు.

**ఉ.10.50**

దురదృష్టమేమంటే బి.హెచ్.ఇ.ఎల్., టాటా, రిలయన్స్ వంటి సంస్థలు ఉన్నప్పటికీ కూడా, దేశంలో నూటికి 50 శాతం ప్రాజెక్టులు సరైన సమయంలో పూర్తి కావడం లేదన్న వాస్తవాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. దీన్ని అధిగమించడానికి, ఇటువంటి ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తూనే, ప్రైవేటు సంస్థలకు other than Government Organizations వారికి ఆలస్యమౌతుందని తెలిసి కూడా, నిర్దిష్ట కాలాన్ని, తక్కువ సమయాన్ని ఉంచి వత్తిడి తీసుకు వచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నామే తప్ప దీంట్లో వేరేది ఏ రకమైంది లేదు. కానీ ఇక్కడవేరే విషయాలు చాలా ఉన్నాయి. ఏదేమైనా, సమయానికి రానటువంటి పరిస్థితులను అధిగమించడానికి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సవరిస్తూ, వాటిని తొందరగా తీసుకు వచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి. చాలా వివరాలు ఉన్నాయి. సవరించిన సమయానికి అనుగుణంగా, ఒప్పందాలకు అనుగుణంగా, లిక్విడిటీ డ్యామేజస్ వేస్తూనే ఈ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామే తప్ప, కాలయాపన చేయడానికి కాదు. రాష్ట్రంలో పవర్ ఎడిషన్ ఎంత ఉంది, ఎన్ని మాసాలు ఆలస్యమౌతోంది వంటి విషయాలు డీటేల్డ్ గా చెప్పమంటే చెపుతాను. ఆలస్యమౌతోంది కాబట్టి, దీన్ని సమర్థిస్తున్నానన్నది కాదు. ఇది వేగవంతం చేయడానికి చేసే కార్యక్రమం అని తెలియజేస్తున్నాను. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, మెరుగైన విధానాన్ని అమలు చేసే విషయంలో, ఎలక్ట్రిసిటీ బోర్డు 'జన్‌కో', 'ట్రాన్స్‌కో' కృషి చేస్తున్న విషయాన్ని ఈ మధ్యనే ఆ శాఖను రెవ్యూ చేసిన సందర్భంలో నేను తెలుసుకొన్న నగ్న సత్యాలు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : అధ్యక్షా, బి.జి.ఆర్ సంస్థ అనేది అనుభవం లేని సంస్థ. ఇంతకు ముందెన్నడూ ఎక్కడా ఇటువంటి పనులు చేయలేదు. రాజకీయంగా పలుకుబడి ఉన్న ఒక ప్రముఖ వ్యక్తి కుమారుడు ఈ బి.జి.ఆర్. సంస్థలో భాగస్వామి. అందువల్లే వీరికి ఇచ్చారు. ఈ రోజు మంత్రి గారు మాట్లాడుతూ, 'టాటా వారి కంటే రూ.70 కోట్లు, రిలయన్స్ కంటే రూ.140 కోట్లు వారు తక్కువకి కోట్

చేశారు' కాబట్టే, ఇచ్చామని అన్నారు. 2008 ఏప్రియల్ కి అది కమీషనై ఉండాలి. కానీ 2009వ సంవత్సరం మే మాసంలో అది కమీషనైంది. ఈ ఏడు నెలల్లో ఒక రోజుకు 1.20 కోట్ల యూనిట్స్, మొత్తం 250 కోట్ల యూనిట్స్ విద్యుచ్ఛక్తిని మనం కోల్పోయాము. ఆ 500 మేగావాట్లు కమీషనైన తరువాత కూడా, 20 పర్యాయాలు అది బ్రేక్ డౌన్ అయింది. ఇప్పటికి కూడా 300 మెగావాట్లు రీచ్ కాలేదు. 500 మెగావాట్లు అది రీచ్ అయితే, అది పేలి పోయే పరిస్థితి ఉంది. మొత్తం జనరేటర్స్ అంతా వైబ్రేటైపోతున్నాయి. అక్కడ సివిల్ కాంట్రాక్టర్ చేసిన నాసిరకం పనుల వల్ల, నిర్మాణ లోపం వల్ల వేసేప్పుడే ఐదు టవర్స్ కూలిపోయాయి. బి.హెచ్.ఇ.ఎల్.లాంటి గొప్ప సంస్థకి, ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకొన్న సంస్థకి కూడా చెడ్డ పేరు తెచ్చింది. దీని ఒక్క దాని వల్ల రూ.1250 కోట్ల నష్టం వచ్చింది. భూపాలపల్లి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందో కూడా ఎవరికీ తెలియదు. ఈ బి.జి.ఆర్ సంస్థలో ఎవరెవరు పార్ట్‌నర్స్‌గా ఉన్నారు, ఎవరు బినామీలు , అసలు మీరెందుకు ఇవ్వాల్సి వచ్చింది. ఈ రోజు వచ్చిన నష్టం ఎంత, కమీషనైన తరువాత 7 మాసాలుగా పనిచేయలేదంటే దాని అర్థం ఏమిటి? ఈ రోజు యూనిట్ విద్యుత్‌ని రూ.7 చొప్పున బయట రాష్ట్ర ప్రభుత్వం కొంటోంది. దీనికి పదివేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. జన్‌కో చరిత్రలో సివిల్ వర్క్స్ ఇప్పటి వరకు ఎప్పుడైనా ప్రైవేటు వారికి ఇచ్చారా అని అడుగుతున్నాను. జన్‌కో దగ్గర సివిల్ ఇంజనీర్లు ఉన్నారు. జన్కో వారే ఈ సివిల్ కాంట్రాక్టులు చేసుకొంటున్నారు. First time in the GENCO History మీరు సివిల్ కాంట్రాక్ట్‌లను ప్రైవేటు వారికి ఎందుకు ఇచ్చారు. ఈ బి.జి.ఆర్. వారు మీ వారు కాబట్టే ఇచ్చారు. వారితో ఎక్కువగా కోట్ చేయించి, వీరిచే తక్కువగా కోట్ చేయించి మీరు ఇచ్చారు.ఆ టాటా వారికి, రిలయన్స్ వారికి చెప్పి ... ఇదంతా కూడా మ్యాచ్ ఫిక్సింగ్ చేయించి ఇవ్వడం జరిగింది.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : అధ్యక్షా, ఈ మూడు యూనిట్స్‌ని అర్హత లేని బి.జి.ఆర్. సంస్థకు ఇవ్వడం వల్లే ఈ కరెంటు కష్టాలు వచ్చాయి. ఆగస్ట్ 2005లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు, ఈ రోజుకి కూడా 400 మెగా వాట్లకు మించి రావడం లేదు. 500 మెగావాట్లు వస్తే ప్రాజెక్టు డ్యామేజ్ అయ్యే పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఫుల్ కెపాసిటీకి ఎప్పుడు వస్తుందని అడుగుతున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ సంస్థ ఏదో బోగస్ సంస్థగా, అర్హత లేని దానిగా, అనుభవంలేని దానిగా మాట్లాడితే మాట్లాడారు. కానీ, మిగతా విషయాలైతే నాకు తెలియవు. ఈ మాటలు కూడా అసత్యాలనేది చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ రోజుల్లో నిర్ణీత కాల సమయంలో పవర్ ప్లాంట్స్ పూర్తి చేయడమే ఒక అరుదైన సమస్య జాతీయ స్థాయిలో అని నేను చెప్పిన సందర్భంలో, ఈ సంస్థ 120 మెగావాట్ల Karpur in Tamilnadu రికార్డ్ టైమ్‌లో, ఒప్పంద కాలంలో పూర్తి చేసిన మాట వాస్తవం. అదేవిధంగా,95 MW gas based combined cycle power plant, Tamilnadu Electricity Board తమిళనాడులో ......

(అంతరాయం)

MR. SPEAKER: Let him finish his answer. Then you can talk.

SRI PONNALA LAKSHMAIAH: I would appreciate if the Hon'ble Members give me an opportunity to explain. If I go wrong or mis-leading, then you can take me to task.

నన్ను పూర్తిగా చెప్పనీయండి. 95 మెగావాట్స్‌ని on time లో చేశారు. The total Projects completed by BGR Energy Systems Limited are 330 MWs in Rajasthan, 95 MWs inTamilnadu and today they are executing 2x600 MWs in Rajsthan 1x600 in Tamilnadu, 2x500 in Maharashtra and 2x500 in Chattisgarh.

This is not the bogus Company. This is not the fly away Company. We have selected this Company based on criteria and based on competitive bidding.

This is the answer for accusation of the Hon'ble Members. On top of it, what they are talking is really nice.

పవర్ తొందరగా ఉత్పత్తి అయితే, రాష్ట్రంలో వినియోగదారులను ఆదుకోడానికి, డిమాండ్ పెరుగుతున్న నేపధ్యంలో, వారు కనబరిచే శ్రద్ధ, ఆత్రుత చాలా సంతోషం అభినందనీయం. కానీ, మన చరిత్ర కూడా... ఈ రాష్ట్రంలో ఎప్పడెప్పుడు ఏ ఏ ప్లాంట్స్ ఏ రకంగా అయ్యాయో చెపితే చాలా విషయాలు ఉన్నాయి.. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొంటే బాగుంటుంది. రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్ 3 గానీ, అప్పర్ సీలేరు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు, సింగూరు, కొత్తగూడెం, రాయలసీమ స్టేజ్ 3, విజయవాడ స్టేజ్ 4 ఈ రోజు మనం మాట్లాడుతున్నాము, వీటిని చూస్తే మనం కనీసం 13 మాసాల కాల వ్యవధి ఎక్కువగా తీసుకొన్న దాని నుండి, 72 మాసాలు ఒప్పందాని కంటే ఎక్కువగా తీసుకొని, పూర్తి చేసిన దాఖలాలు ఈ రాష్ట్రంలో ఉంటే, అది కూడా.. ఆ రోజు తొందరగా పూర్తి చేసి ఉంటే చాలా కోట్ల రూపాయల కరెంటు మనం ఉపయోగించుకొనే అవకాశం ఉండేది. ఆ విషయాలను కూడా గుర్తుంచుకొంటే మంచిదని తెలియజేస్తున్నాను.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ తెలియజేస్తాము. First time in the History of Genco or APSEB ప్రైవేటు వారికి సివిల్ కాంట్రాక్టులు ఇవ్వడమే తప్పు. ఇది కమీషన్‌లకు కక్కుర్తి పడి ఇచ్చిన విషయం.

MR. SPEAKER : Please don't make wild allegations. Any allegation that is to be made should be in writing and for that you have to take permission. మీరు ఊరికే అలగేషన్స్ చేసి పోతే ఎట్లా అండి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: అధ్యక్షా, ఈ మూడు యూనిట్స్ నిర్ణీత కాలంలో ప్రారంభం కాకుండా ఆలస్యంగా ప్రారంభమైనా, అవి ఈ రోజు వి.టి.పి.ఎస్. టవర్ అని చెప్పేది 7 నెలలుగా పని చేయడం లేదు. తద్వారా మనకు రూ.1260కోట్లు నష్టం వచ్చింది. అదే విధంగా భూపాలపల్లి 2009 ఏప్రియల్‌కి కమీషన్ కావాల్సి ఉంటే, నేటి వరకు కాలేదు. కొత్తగూడెం కూడా 2010లో పూర్తి కావాలంటే అది కాలేదు. మూడు యూనిట్స్‌కి సివిల్ కాంట్రాక్ట్‌కి రూ.1800 కోట్లకి ఇచ్చారు. ఇవన్నీ బోగస్ సంస్థకి ఇచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కార్యక్రమాల వల్ల ఈ రోజు పవర్ అనేది లేకుండా పోయింది. రైతులకు, గృహ వినియోగానికి, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాను కట్ చేస్తున్నారు. రాష్ట్రం అంధకారం అయిపోయింది. దీనికి ప్రభుత్వ విధానమే కారణం. బోగస్ సంస్థకు ఇవ్వడం వల్లే వారు సకాలంలో చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. ఈ పవర్ ఫేల్యూర్స్‌కి ఈ రాష్ట్ర ప్రభుత్వమే కారణం. దీనికి మా నిరశన తెలియజేస్తున్నాను.

ఉ.11.00

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు వాకౌట్ చేస్తే మీరు రిప్లై చెప్పాలి. నిరసనకు మీరు ఆన్సర్ యివ్వాల్సిన అవసరం లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నేను రిప్లై యివ్వడం నిరసనకు కాదండీ, వారు తమ నిరసన ప్రకటనలో మేం వాస్తవాలు చెప్పలేదని అన్నారు. ఆ విధంగా వారు ప్రస్తావించిన అంశాలు వాస్తవం కాదు. ఆ విషయాన్ని సభ దృష్టికి నేను తీసుకు వస్తున్నాను అధ్యక్షా. ఈ 3 ప్లాంట్సులో కొంత ఆలస్యం జరిగిందని చెప్పి, బోగస్ సంస్థలు అని చెప్పి, ఉత్పత్తికి అనుకూలంగా ప్రభుత్వం పనిచేయడం లేదు అన్నట్లుగా మా మీద వారు ఆరోపణ చేశారు. ఆ ఆరోపణను సవరించడానికి, వాస్తవాన్ని చెప్పడానికి నేను ఒకటే నిమిషం సమయం తీసుకుంటాను. 1994-95 నుంచి 2003-04 లో 5,071 మెగావాట్స్ సామర్థ్యం కలిగిన ఉత్పత్తిని ఆ కాలంలో సాధించగలిగాము. 9 సంవత్సరాల కాలంలో సంవత్సరానికి 563 మెగావాట్స్ అదనంగా ఆ కాలంలో తీసుకువచ్చిన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే వారి ప్రకటన గాని, యిక్కడ ప్రస్తావించిన అంశాలు గాని వాస్తవం కాదనేది నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను.

## సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీల పునరుద్ధరణ

ప్రశ్న నెం .49(1446)

శ్రీ జి. వీర శివా రెడ్డి (కమలాపురం)- గౌరవనీయులైన చిన్న తరహా పరిశ్రమలు, చక్కెర, ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి, ముద్రణ, స్టేషనరీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఫ్యాక్టరీలు గానుగ ఆడు కార్యకలాపాలను నిలిపివేసినందదున, చెరుకు పెంపకందారుల ప్రయోజనం కోసం సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీలను పునరుద్ధరించేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి,

ఆ) వాటాదారులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఫ్యాక్టరీలకను ప్రైవేటు పార్టీలకు కౌలుకు
యివ్వడమవుతున్నదా,

ఇ) ఫ్యాక్టరీలలో గానుగ ఆడు కార్యకలాపాలను ప్రారంభించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**చిన్నతరహా పరిశ్రమలు, చక్కెర, ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి( శ్రీమతి డి.కె.అరుణ):**

అ,ఆ,ఇ) కడప, జంపని, నిజామాబాదులలో సహకార రంగంలో వున్న మూడు చక్కెర ఫ్యాక్టరీలు తగినంత చెరుకు లభ్యంగా లేని కారణంగా పనిచేయడం లేదు. ఈ సహకార చక్కెర ఫ్యాక్టరీల నిర్వహణను మెరుగుపరచేందుకు నిర్ణయాత్మక అధ్యయనాలు జరిపి, మార్పి *వరి నాటికే ప్రమాణాలను సూచించడానికి* ప్రభుత్వం,హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్, సాంకేతిక కన్సల్టెన్సీ ఆర్గనైజేషన్ లిమిటెడు(ఎపిఐటిసిఓ)ను నియమించింది.

శ్రీ జి. వీర శివారెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో సహకార రంగంలో సహకార షుగర్ ఫ్యాక్టరీలలో దాదాపు 8-9 ఫ్యాక్టరీలు సక్రమంగా పని చేస్తున్నాయి. కడప, జంపని, నిజామాబాద్ లలో వున్న సహకార షుగర్ ఫ్యాక్టరీలు మాత్రం పని చేయడం లేదు. ఇక్కడ పనిచేసే అధికారుల అలసత్వం వల్ల, ఇన్‌చార్జ్ ఎంపీలు వుండటం వల్ల ఈ సహకార షుగర్ ఫ్యాక్టరీలు మూడూ పూర్తిగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా కడప సహకార షుగర్ ఫ్యాక్టరీకి పోయిన సంవత్సరం చెరకు బాగా వేయడం జరిగింది. అక్కడ ఇన్‌ఛార్జ్ ఎంపి వుండటం వల్ల అక్కడ క్రషింగ్ జరుగకుండా , ఆ చెరకును వేరే ఫ్యాక్టరీలకు తరలించడం జరిగింది.

నేను తమ ద్వారా మేడం గారిని అడుగుతున్నది ఏమంటే, గత 5 సంవత్సరాలుగా కడప షుగర్ ఫ్యాక్టరీకి మీరు ఎంత డబ్బు యిచ్చారు, అంత మొత్తం డబ్బు యిచ్చినా కూడా ప్రతి సంవత్సరం క్రషింగ్ జరుగక పోవడానికి కారణం ఏమిటి? ఈ కడప, జంపని, నిజామాబాద్‌లలో వున్న రైతులు చెరుకు పంట వేయడానికి సిద్ధంగా వున్నారు సార్. అయితే, వారికి కావలసిన విత్తనాలు, ఎరువులు అందించడంలో అక్కడ వున్న మేనేజ్‌మెంట్ విఫలమైంది. సహకార రంగంలో మిగతా షుగర్ ఫ్యాక్టరీలన్నీ బాగా నడుస్తున్నాయి. ఈ 3 ఫ్యాక్టరీలే చాలా రోజుల నుంచి నడవడం లేదు. కాబట్టి, ఈ ప్రభుత్వం కడప, జంపని మరియు నిజామాబాద్ షుగర్ ఫ్యాక్టరీలను నడిపిస్తుందా లేదా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అంతేగాకుండా, కడప షుగర్ ఫ్యాక్టరీకి గత 5 లేక 6 సంవత్సరాలుగా ఎంత డబ్బు ఖర్చు పెట్టారు, అంత డబ్బు ఖర్చు పెట్టినప్పటికీ కూడా ఆ షుగర్ ఫ్యాక్టరీలలో క్రషింగ్‌కు ఎందుకు నోచుకోలేదు, కారణాలు ఏమిటి, అసలు దానికి ఖర్చు పెట్టాల్సిన డబ్బు అంతా ఏమైంది?

శ్రీ నక్కా ఆనంద్‌బాబు (వేమూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. నా నియోజక వర్గంలో జంపని కర్మాగారంలో 2 సంవత్సరాల నుంచి క్రషింగ్ నిలిపి వేయబడి వుంది. ఇంకో సంవత్సరం కూడా యిదే పరిస్థితి వుంటే అక్కడి మిషనరీ అంతా కూడా తుక్కు కింద అమ్ముకోవలసిందే తప్ప వేరే గత్యంతరం వుండదు. రాష్ట్ర మంత్రి వర్యుల స్వంత నియోజక వర్గం అది. అదే విధంగా డెప్యూటీ స్పీకరు గారూ, మరో ఇద్దరూ ఆ నియోజక వర్గానికి చెందిన వారున్నారు. మరి అటువంటి ప్రతిష్టాత్మకమైనటువంటి ప్రాంతంలోని పరిశ్రమ మూతపడింది. అయినా, ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. 400 కార్మిక కుటుంబాల వారు వీధిన పడ్డారు. మంత్రి వర్యులు అక్కడి రైతులు చెరకు పండించడంలో సహకరించడం లేదని అన్నారు. అక్కడ రైతులు చెరకు పండిస్తున్నారు. రైతాంగం అక్కడ పండించిన చెరకు పంటను ఉయ్యూరు, చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీలకు పంపుతున్నారు. ఆ పరిస్థితి అవసరం లేదు. అక్కడ స్థానికంగా ప్రతిష్టాత్మకమైన షుగర్ ఫ్యాక్టరీ కలిగి కూడా వేరే షుగర్ ఫ్యాక్టరీలకు చెరకు తోలవలసిన అవసరం లేదు. కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని ప్రోత్సహించి ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇప్పుడు మంత్రి గారు చెప్పిన విషయాలన్నీ సత్యదూరం . ఎందుకంటే ఆల్‌రెడీ 4 వేల ఎకరాలలో రైతులు చెరకు పంట వేసి వున్నారు. కాబట్టి దీనిని ప్రభుత్వం ప్రోత్సహించి ముందుకు తీసుకు రావలసిందిగా కోరుతున్నాను. కడప షుగర్ ఫ్యాక్టరీకి ప్రభుత్వం తమ సహకారం అందించింది. అదే విధంగా ఈ ఫ్యాక్టరీ ముఖ్యమంత్రిగారి సొంత నియోజకవర్గం వేమూరు నియోజక వర్గానికి చెందింది. కాబట్టి , ఈ ఫ్యాక్టరీకి ఏవిధంగా ప్రోత్సాహం యిచ్చి, కార్మికులను రైతులను ఆదుకుంటారో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మండవ వేంకటేశ్వర రావు (నిజామాబాద్ రూరల్): అధ్యక్షా, మంత్రి గారు కన్సల్టెన్సీలను అపాయింట్ చేశామని చెప్పారు. అవి వచ్చిన తర్వాత పరిశీలించి ఈ ఫ్యాక్టరీలను నడపడం గురించి

చెబుతామన్నారు. అసలు కన్సల్టెన్సీలను ఎప్పుడు వేశారు? ఇప్పటి వరకూ వోస్లీ టెక్నికలీ చూస్తున్నారా? లేక అక్కడ వున్న పరిస్థితులను అవగాహన చేసుకుని అక్కడ ఫ్యాక్టరీలను నడపాలనే ఆలోచనలో ఏమైనా వున్నారా?

అలాగే, మేం అడిగిన ప్రశ్నలో కార్యక్రమాలు నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలలో ఫ్యాక్టరీలలో వాటాదారులైన రైతులకు యిప్పటి వరకూ యివ్వవసిన బకాయీలు యివ్వలేదు. ఇదే హౌస్‌లో ఈ విషయమై మేం ప్రశ్నించినప్పుడు తప్పకుండా దానికి ఆన్సర్ యిస్తామని చెప్పారు. ఇంతవరకూ దానికి సంబంధించి ఆన్సర్ యివ్వలేదు. గతంలో కమిట్‌మెంట్ యిచ్చినటువంటి ఫ్యాక్టరీ యాజమాన్యం గాని, ప్రభుత్వం గాని, మాకు యింకా యివ్వాల్సిన పేమెంట్ బకాయిలు అలాగే వున్నాయి. పేమెంట్ బకాయిలు యింకా యివ్వనేలేదు. వాటన్నింటినీ సమగ్రంగా ఆలోచించి, పేమెంట్ యిచ్చి, రైతాంగం చెరుకు పంట వేసుకోవడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? ఇప్పటి వరకూ విత్తనాలు కూడా లేవు. ఈ విత్తనాలు వారికి అందించే కార్యక్రమంలో భాగస్వామ్యం కలిగినటువంటి ఒక కమిటీని వేస్తారాలేదో తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం) : అధ్యక్షా ధన్యవాదాలండీ. గతంలో గౌరవనీయులు గీతా రెడ్డి గారు మంత్రి గా వున్నప్పుడు ఒక ప్రకటన చేయడం జరిగింది. దాని గురించి మీ ద్వారా నేను యిప్పుడు మంత్రి గారిని కోరేది, వారు రాష్ట్రంలో ఒక 3 చక్కెర ఫ్యాక్టరీలు తప్ప ఇంచుమించు మిగిలిన అన్ని ఫ్యాక్టరీలూ కూడా యిబ్బందులలో వున్నాయన్నారు. చాలా వరకూ అన్నిటినీ మూసివేయడం జరిగింది అన్నారు. ముఖ్యంగా పిఠాపురంలో వున్న చక్కెర ఫ్యాక్టరీని అన్యాయంగా మూసివేయడం జరిగింది. దానిలో రైతులకు రావలసిన, కార్మికులకు రావలసిన బకాయిలు కూడా చెల్లించలేదు. 500 మంది కార్మికులకు యింకా బకాయిలు చెల్లించాల్సి వుంది. అందులో సుమారు 100 మంది కార్మికులు బకాయిలు రాకపోవడంతో అనారోగ్యంతో మందులు లేక, ఆకలి బాధతో చనిపోవడం జరిగింది. ఈ విషయమై యింతవరకూ ప్రభుత్వం ఎటువంటి చర్యా తీసుకోలేదు.

అంతేగాకుండా, మేడం గీతా రెడ్డి గారు ఈ శాఖా మంత్రిగా వున్నప్పుడు రూ. 250 కోట్లను కేంద్రం నుంచి తీసుకువచ్చి రాష్ట్రంలో వున్న చెరకు ఫ్యాక్టరీలన్నింటినీ కూడా పునరుద్ధరిస్తామని ఒక ప్రకటన చేయడం జరిగింది. దానిని ఎంతవరకూ అమలు చేస్తున్నారు? అదే విధంగా కార్మికులను ఆదుకునేందుకు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఫ్యాక్టరీలను పునరుద్ధరించడానికి తీసుకోబోయే చర్యలేమిటి? చెరకు రైతులకు యిచ్చేటువంటి గిట్టుబాటు ధర విషయంలో ఏమి చర్యలు తీసుకోబోతున్నారు తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇంత సమాచారం కావాలంటే మీరు డిబేట్ పెట్టుకోవాల్సి వుంటుంది.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం): అధ్యక్షా , మీ ద్వారా మంత్రి గారిని కోరేది వాటాదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా , ప్రైవేటు వ్యక్తులకు లీజు యిచ్చే విషయం గురించి మంత్రి గారు ఎటువంటి సమాధానం చెప్పలేదు. మాది నంద్యాల షుగర్ ఫ్యాక్టరీ ఆ రోజు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ కింద రైతులు తమ వాటా కట్టడం జరిగింది. కీర్తిశేషులు పెండేకంటి వెంకట సుబ్బయ్య గారు, అయ్యప రెడ్డి గారు

మా ప్రాంతంలో ఒక సహకార చక్కెర ఫ్యాక్టరీ వుండాలన్న వుద్దేశ్యంతో రైతుల నుండి వాటా డబ్బులను తీసుకు వచ్చి ఫ్యాక్టరీని పెట్టడం జరిగింది. ఈ నాడు ఆ రైతులు చాలా మంది అప్పులపాలై, ఆ అప్పులను కట్టలేక జైళ్లపాలై వున్నారు. ఈ రోజు ఆ ఫ్యాక్టరీని ప్రైవేటు వారికి యివ్వడం జరిగింది. కాని అందులో వున్న వాటాదారులైన రైతులకు వారి వాటాధనం మాత్రం ఒక్క రూపాయిని కూడా రిటర్న్ యిచ్చే పరిస్థితిలో లేదు. వాల్యూస్ అన్నీ పెరిగిపోయాయి తప్ప ఈ నాడు రైతులకు ఎటువంటి లాభంలేదు. కాబట్టి రైతులకు ఆ ఫ్యాక్టరీలో పెట్టిన వాటా ధనాన్ని ఖచ్చితంగా యిప్పించే విధంగా ప్రభుత్వాన్ని ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

ఉ 11.10

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, వీర శివారెడ్డి గారు, మండవ వెంకటేశ్వర రావు గారు, వంగా గీత గారు చెరకు ఫ్యాక్టరీల గురించి ప్రశ్నలు అడిగారు. వీర శివారెడ్డి గారు కడప ఫ్యాక్టరీ గురించి అడిగారు. కడప ఫ్యాక్టరీకి యాక్చువల్‌గా ఒక లక్షా అరవై రెండు వేల టన్నుల చెరకు క్రషింగ్ చేయడానికి వుండాలి. కానీ గత రెండు సంవత్సరముల నుండీ 15 శాతానికి మించి చెరకు లేదు. నిజామాబాద్ ఫ్యాక్టరీలో కూడా అదే పరిస్థితి వుంది. జంపనలో ఇదే పరిస్థితి. జంపనలో కేవలం 345 ఎకరాలలో చెరకు వేయడం జరిగింది. ఈ చెరకు లభ్యం లేని కారణంగానే రైతుల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారు పండించిన పంటకు ఇబ్బందులు తలెత్తకుండా వుండడానికి చెరకు తోటలలో పండించిన చెరకు మిగిలిపోకుండా వుండడానికి చక్కెర కమీషనర్ గారు ఆ చెరకు కర్మాగారాల పరిధిలో వున్న చెరకును ఇతర దగ్గర వున్న కర్మాగారాలకు మళ్లించడానికి అనుమతించవలసిందిగా నిజామాబాద్‌కు, కడపకు యన్‌వీఆర్ చక్కెర కర్మాగారం పైన ఆదేశాలను డిశెంబరు 19,2009లో లేఖ ద్వారా తెలపడం జరిగింది. ప్రస్తుతం 2009-10 సంవత్సరానికి గాను మూడు చక్కెర కర్మాగారాల పరిధిలో లభించే చెరకు పంటను చెరకు రైతులు తమకు నచ్చిన చక్కెర కర్మాగారాలకు సరఫరా చేసుకోవలసినదిగా కూడా రైతులకు సూచించడం జరిగింది. దీని ప్రకారం వీర శివారెడ్డి గారు కడప గురించి మాట్లాడుతూ అక్కడ ఎంత స్పెండ్ చేశారనే విషయాన్ని అడిగారు. 1990-95లో ఈ కడప ఫ్యాక్టరీ మూతపడింది, ముంబై హైకోర్టు ఆదేశాల మేరకు లాకౌట్ చేశారు. ఐడిబిఐకి, ఐయఫ్‌సికి, యల్‌ఐసికి ఇవ్వవలసిన అప్పులన్నింటిని కూడా వన్ టైం సెటిల్‌మెంటు క్రింద 366 లక్షల రూపాయలు చెల్లించి ఆ ఫ్యాక్టరీని 2004వ సంవత్సరంలో ఓపెన్ చేయించడం జరిగింది. 10 సంవత్సరాలు మూతపడినటువంటి ఫ్యాక్టరీని తెరిపించి 18 కోట్ల రూపాయలను కూడా ఆ ఫ్యాక్టరీకి ఖర్చు పెట్టడం జరిగింది. అయినప్పటికీ ఆ ఫ్యాక్టరీల పరిధిలో వున్నటువంటి చెరకు లేకపోవడం వలన రెండు సంవత్సరాల నుండి కూడా అక్కడ వుండవలసిన చెరకు లేకపోవడం, అంటే 15 శాతం చెరకు లేకపోవడం వల్లనే క్రషింగ్ నిలిపివేయడం జరిగింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు వున్నప్పుడే ఈ మూడు ఫ్యాక్టరీలు మూతపడినటువంటి విషయాన్ని దృష్టిలో వుంచుకొని అపిటోకోకు గత జూలై నెలలో ఇవ్వడం జరిగింది. అపిటోకోకు ఈ మార్చిలోగా వెళ్లని వాళ్లను సబ్‌మిట్ చేయమని చెప్పాము. అవి రాగానే ఇమ్మీడియట్‌గా ఈ మూడు ఫ్యాక్టరీల మీద ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

## డివిజనల్ అభివృద్ధి అధికార వ్యవస్థ

ప్రశ్న నెం.50(1512)

శ్రీ మల్లాది విష్ణు – గౌరవనీయులైన పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు పెరుగుతున్న దృష్ట్యా, డివిజనల్ అభివృద్ధి అధికారి వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు ఏదైనా ప్రతిపాదన వుందా:

(ఆ) అయితే, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఇతర శాఖలకు చెందిన సంక్షేమ పథకాలు, విధులను, కర్తవ్యాలను సదరు పదవి క్రిందకు తీసుకుని రావడమవుతుందా:

(ఇ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగారు (శ్రీ బొత్స సత్యనారాయణ):**

(అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

( అంతరాయం )

MR. SPEAKER : Minister Garu, have a meeting with these Members.

శ్రీ మల్లాది విష్ణు : అధ్యక్షా, పంచాయితీరాజ్ వ్యవస్థలో ముఖ్యంగా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను కూడా సమన్వయం చేయడం, అన్ని ప్రభుత్వ శాఖలు కూడా డివిజన్ స్థాయిలో పనిచేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను, శాఖలను సమన్వయం చేసే విధంగా .......

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారూ, మీతో మీటింగు పెట్టుకొని, you can sort out the problem. మనకు సమయం లేదు. It is an important issue. అందుకని మినిష్టరు గారితో మీటింగు పెట్టమని అన్నాము. Please take your seat.

శ్రీ మల్లాది విష్ణు : అధ్యక్షా, పంచాయితీరాజ్ వ్యవస్థలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనేక సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను కూడా క్రింది స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే అన్ని ప్రభుత్వ శాఖలను కూడా సమన్వయం చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా రెవిన్యూ వ్యవస్థలో మాదిరిగానే పంచాయితీరాజ్ వ్యవస్థలో కూడా డివిజనల్ స్థాయి అధికారి ఆఫీసుకానివ్వండి, డివిజనల్ స్థాయి అధికారిని గానీ నియమించేటటువంటి ఆలోచన ప్రభుత్వం వద్ద వుందా అని చెప్పి మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే క్వాలిఫైడ్ అయినటువంటి ఎంపిడిఓలకు ప్రమోషన్ ఇచ్చి వారిని అక్కడి అధికారుల క్రింద నియమిస్తే ఏ విధంగా పనిచేస్తారని మీద్వారా మినిష్టరు గారిని అడుగుతున్నాను.

శ్రీ జి. బాబురావు (పాయకరావుపేట): అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ ప్రశ్న. ఇది 294 మంది ఎంఎల్‌ఏలకు సంబంధించినటువంటి ప్రశ్న, చాలా ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే మండల డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టు అనేది మన ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేసేటటువంటి అధికారి. ఈరోజున మిగతా శాఖలలో వున్న అధికారులు రెవిన్యూ గానీ, సహకార శాఖలో గానీ ఏ శాఖలో అయినాసరే వాళ్లందరికీ కూడా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టు వున్నది. కానీ ఈ అభివృద్ధి, సంక్షేమం తరువాత పేద ప్రజలకు సంబంధించినటువంటి అన్ని సంక్షేమ పథకాలకు సంబంధించినటువంటి అధికారులు వుండి, వారికి డివిజనల్ స్థాయిలో ఒక్క అధికారి లేకపోవడం నిజంగా శోచనీయం. నేను రిక్వెస్ట్ చేసేదేమంటే ముఖ్యంగా ఇటు అన్ని పథకాలు బాగా పటిష్టంగా మనకు ............

మిస్టర్ స్పీకర్ : డివిజనల్ స్థాయిలో ఒక అధికారి కావాలి అంతేకదా యస్, మినిష్టరు గారూ.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యుల నుండి ఈ పంచాయితీరాజ్ వ్యవస్థలో ఒక డివిజనల్ అధికారిని, ఒక డెవలప్‌మెంట్ ఆఫీసర్‌ని పెట్టాలని, దాని తాలూకా పెడుతున్నారా, ప్రతిపాదన ఏమైనా వుందా అని వారు కోరడం జరిగింది. ప్రభుత్వం వద్ద డిస్కషన్‌లో వుంది ఈ ప్రతిపాదన. సుమారు 1097 మండలాలు వున్నాయి కాబట్టి యంపిడిఓ పోస్టులు వున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఒక డివిజనల్ స్థాయిలో అటు సిఇఓకి, ఇటు డిప్యూటీ సి.ఇ.ఓకి మధ్యన పెట్టి మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని కూడా పర్యవేక్షించడానికి వుంటే బాగుంటుందనే ప్రతిపాదన వుంది. ఇదింకా ప్రతిపాదన దశలో వుంది. దానికి ఏయే గైడ్‌లైన్స్, ఏయే కార్యక్రమాలు అప్పచెప్పాలి? ఇవన్నీ కూడా శాంక్షన్ పోస్టులు, ఇంకా ప్రారంభ దశలో వున్నాయని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అవన్నీ కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

MR. SPEAKER: I will instruct the Minister to convene a meeting as soon as possible. ఇప్పుడు మీది మీటింగు పెట్టమని చెబుతానండి.

Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

1. “A copy of the Report and Accounts of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year 2007, as required under Section 619-A[3] of the Companies Act, 1956.

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 12.15 p.m. today for the Budget Presentation.

(Then the House adjourned at 11.17 a.m.)

మ.12.15

( తేనీటి విరామానంతరం సభ మరల పగలు 12.15 గంటలకు సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR. SPEAKER: Presentation of Budget by the Hon'ble Chief Minister and Finance Minister.

## 2010-2011 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

డా. కె. రోశయ్య ముఖ్యమంత్రి2010-2011 (అనుబంధం, తెలుగు, ఇంగ్లీషు)

(బడ్జెట్ ప్రసంగం మధ్యలో అధికార, ప్రతిపక్ష సభ్యుల ప్రతిస్పందనలు..........)

పేజీ నెం.2, పేరా నెం.3
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.

పేజీ.నెం. 4, పేరా నెం.6
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.
శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు: లేదు, లేదు .

పేజీ.నెం. 4, పేరా నెం.7
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.

పేజీ నెం. 5, పేరా నెం.8
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు ' ఏమీ ఇవ్వలేదు ' అని అన్నారు.

పేజీ నెం. 5, పేరా నెం.9
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.
శ్రీ సముద్రాల వేణుగోపాలాచారి: కోటిన్నర రూపాయలు ఇవ్వండి.

పేజీ.నెం.6, పేరా నెం.10
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.

పేజీ నెం. 6, పేరా నెం.11
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.
శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: అంత లేదు సార్ .

పేజీ నెం. 7, పేరా నెం.12
శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: రైతులకు యూరియా అందడం లేదు.

పేజీ నెం. 7, పేరా నెం. 13
శ్రీ పి. కేశవ్ : సరిగ్గా అమలు చేయడం లేదు సార్ .
శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : అంతా భ్రాంతి

పేజీ నెం. 8, పేరా నెం. 15
శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి  : అందులో ఎన్ని బ్రతికున్నాయి సార్

పేజీ నెం. 9, పేరా నెం. 17
శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు: జలయజ్ఞం కాదు సార్, లక్ష్మయ్య గారికిది ధనయజ్ఞం.

పేజీ నెం. 9, పేరా నెం. 17
డా. నాగం జనార్ధనరెడ్డి : అంతా మోసం .

పేజీ నెం.10, పేరా నెం.18, 19
తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు ఈ వయసులో అబద్దాలు చెప్పొద్దండీ అని అన్నారు.

పేజీ నెం. 11, పేరా నెం. 20
శ్రీ పి. కేశవ్: ఆకలిరాజ్యం సార్

పేజీ నెం. 11, పేరా నెం. 22
తెలుగుదేశం సభ్యులు దోపిడీ ప్రభుత్వం సార్ అన్నారు.

పేజీనెం. 13, పేరా నెం. 25,26
శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి :అంతా బోగస్

పేజీ నెం. 14, పేరా నెం. 27, 28
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.
తెలుగుదేశం పార్టీ సభ్యులు అంతా బోగస్, బోగస్ అన్నారు.

పేజీ నెం. 15, పేరా నెం. 29, 30, 31
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.

పేజీ నెం. 16, పేరా నెం. 32, 33

అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.
తెలుగుదేశం సభ్యులు ఇచ్చిందేమీ లేదు అన్నారు.

పేజీ నెం. 17, పేరా నెం. 37
తెలుగుదేశం సభ్యులు 'అందరికీ విద్య లేదు' అని అన్నారు.

పేజీ నెం. 18, పేరా నెం. 37, 38
తెలుగుదేశం సభ్యులు కొంతమంది 'సరసాదేవి, వెలుగుబంటి సూర్యనారాయణ' అన్నారు.

పేజీ నెం. 18, పేరా నెం. 39
శ్రీ కె.ఇ. ప్రభాకర్: కరెంటు లేదు సార్

పేజీ నెం. 19, పేరా నెం. 40, 41
శ్రీ సముద్రాల వేణుగోపాలాచారి: డబ్బులెక్కడున్నాయి సార్

పేజీ నెం. 20, పేరా నెం. 42, 43, 44
తెలుగుదేశం పార్టీ సభ్యులు కొంతమంది 'ఆరోగ్యశ్రీ కాదు సార్, అనారోగ్యశ్రీ ' అని అన్నారు.

పేజీ నెం. 21, పేరా నెం. 45
శ్రీ ధూళిపాళ నరేంద్ర కుమార్: ఎంప్లాయిమెంట్ కాదు సార్, ఎక్స్‌ప్లాయిటేషన్ .

పేజీ నెం.22, పేరా 50
శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: ఎక్కడిస్తున్నారు సార్ ?

పేజీ నెం. 23, పేరా నెం.51
శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: ఎన్నిసార్లు చెబుతారు, ఎన్నిసార్లు మోసం చేస్తారు

పేజీ నెం. 23, పేరా నెం. 53
శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: పబ్లిక్ ప్రైవేట్ దోపిడీ

పేజీ నెం. 24, పేరా నెం. 55
శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: ఎప్పుడు మొదలుపెడతారు?

పేజీ నెం. 25, పేరా నెం. 57, 58
శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి : విద్యుత్ సరఫరా చెయ్యలేకపోతున్నారు కాబట్టి, కొవ్వొత్తుల పథకం పెట్టండి
శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: 9 గంటల కరెంటు ఎప్పుడిస్తారు.

పేజీ నెం. 26, పేరా నెం. 61, 62
శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: మంచినీళ్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు

పేజీ నెం. 27, పేరా నెం. 63, 64
అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.

పేజీ నెం. 27, పేరా నెం. 65
శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: కరువు గురించి చెప్పలేదు, ఆ పేజీ గురించి మర్చిపోయారా?

పేజీ నెం. 28, పేరా నెం. 66
శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు: ఔటర్ రింగురోడ్డుకు సంబంధించి ఇది ఔటర్ కాదు, అనకొండ.

పేజీ నెం. 28, పేరా నెం. 67
శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కృష్ణా జలాలు ఏమయ్యాయి?

పేజీ నెం 29, పేరా నెం. 70

అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.

పేజీ నెం. 29, పేరా నెం. 72
శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : లక్ష్మయ్య గారి పంట పండింది .

పేజీ నెం. 30, పేరా నెం. 74
శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: వడ్డీ ఎంతో చెప్పలేదు.

పేజీ నెం. 31, పేరా నెం. 75, 76
శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్టు .

MR. SPEAKER: The House is adjourned to meet again at 9 a.m. on Tuesday, the 23rd February, 2010.

(The House then adjourned at 1.24 p.m. to meet again at 9.00 a.m. on 23.02.2010.)